# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 116 | శుక్రవారంవారం 25-04-2025 | పేజీలు : 12 | వెల-3




## తెలంగాణ పోలీస్.. భేష్ !



డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీలకు సీఎం అభినందనలు

## ఉత్తమ పంచాయతీగా మాల్



ప్రధాన నరేంద్రమోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి

## కమీషన్ల కిక్కు జగన్ జేబులోకే

'సొంత లాభం' కోసమే మద్యం పాలసీ

వసూలులో చాణక్యదే కీలక పాత్ర ఆయన నుంచి రాజ్ కసిరెడ్డికి నిధులు

సాయిరెడ్డి, మిథున్, బాలాజీ, వైఎస్ అనిల్ ద్వారా జగన్‌కు...

హైదరాబాద్‌లోని హొటల్లో స్కామ్‌కు బీజం

మద్యం కంపెనీలతో సజ్జల శ్రీధర్ భేటీ 12తో మొదలై 20 శాతానికి చేరిన కమీషన్

ముడుపులు ఇచ్చిన వారికే ఆర్డర్లు

చాణక్య రిమాండ్ రిపోర్టులో 'సిట్' వెల్లడి

రిమాండ్ విధింపు.. బెజవాడ జైలుకు తరలింపు



మద్య నిషేధ హామీతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్... అదే మద్యం నుంచి వేల కోట్ల కమీషన్లు పిండుకున్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తేల్చింది. స్కామ్‌కు రాజ్ కసిరెడ్డి సూత్రధారి కాగా... కంపెనీల నుంచి కమీషన్ల వసూలులో ఆయన తోడల్లుడు చాణక్య కీలక పాత్ర పోషించినట్లు



- టీడీపీలో తేలని చైర్మన్‌గిరీ

- వైసీపీలో చక్రం తిప్పుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి



# ఇక స్థానిక ప్రభుత్వాలు

స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపిచ్చారు. దానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీలో జాతీయ సమగ్రతా ప్రాంగణాలు నెలకొల్పాలని, అక్కడే జాతీయ స్తూపం నిర్మించాలన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలని.. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలని.. అన్ని రంగాల్లో స్వయంప్రతిపత్తి సాధించాలని.. అభివృద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాలని ఆకాంక్షించారు. 'కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను చేపట్టాను. 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. ఏ పనికి ఎంత కేటాయింపు జరిగిందో అదే పనికి నిధులు ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలని..

**ప్రతి పంచాయతీలో జాతీయ సమగ్రతా ప్రాంగణం**

**అందులో జాతీయ స్తూపం ఏర్పాటు.. రాజకీయాలకతీతంగా పంచాయతీలకు నిధులు**

**వాటి స్థలాలు, ఆస్తులకు ఆడిట్ జరగాలి.. అవి స్వయంప్రతిపత్తి సాధించాలి**

**అభివృద్ధి, ఆకాంక్షలతో స్వర్ణ గ్రామాలుగా వెలగాలి.. నిధుల మళ్లింపు, వృ?థా వ్యయం వద్దని ఆదేశించా**

**పారదర్శకంగా సిబ్బంది బదిలీలు.. ఉపాధి కూలీలని అనొద్దు**

**జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన**

మిగతా2లో

# కుప్పంలో క్యాంపు రాజకీయాలు

వైసీపీనుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్న నలుగురు కౌన్సిలర్లను కలుపుకుని అధికార పార్టీకి మొత్తం 10 మంది కౌన్సిలర్లు, వైసీపీకి 14 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ పదవితోపాటు కౌన్సిలర్ పదవికి కూడా డాక్టర్ సుధీర్ రాజీనామా చేశాక 16వ వార్డు ఖాళీగానే ఉంది. దీనికి ఇప్పట్లో ఎన్నికలు ప్రకటించక పోవడంతో ప్రస్తుతానికి 24 మంది మాత్రమే కౌన్సిల్‌లో ఉన్నారు. చైర్మన్ ఎన్నికల్లో ఈ 24 మందితోపాటు టీడీపీ, వైసీపీ ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భరత్‌లకు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఓటు హక్కు ఉంటుంది. స్థానిక ఎమ్మెల్యే కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటు కలిగి ఉంటారు. ఈ లెక్కన తీసుకుంటే ఈ ముగ్గురు ఎక్స్ అఫిషియో సభ్యులతోపాటు 24 మంది కౌన్సిలర్లు కలిపి మొత్తం 27 మందికి మున్సిపల్ కౌన్సిల్‌లో ఓటు హక్కు దఖలు పడుతుంది. కోరం ఉండాలంటే కనీసం 14 మంది సభ్యులు కౌన్సిల్ సమావేశానికి హాజరు కావాలి. ఇక్కడే అధికార టీడీపీ ప్రస్తుతానికి చిక్కులు ఎదుర్కొంటోంది.

మిగతా2లో

# పాలనలో మానవీయకోణం

**వేగవంతమైన సేవలకు ఏఐ వినియోగం**

**స్మార్ట్ పాలనకు '4. ఓ'లో అధిక ప్రాధాన్యం**

**పాత పాలన పంథాను మార్చుకోవాలి**

**గతంలోని పద్ధతులకు నూతన సాంకేతికత జోడించాలి**

**ఆ దిశగా ప్రజాసేవకు సిద్ధం కావాలి**

**రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్**

**శాఖాధిపతులకు ఏఐ వర్క్‌షాప్**

**ప్రారంభంలో సీఎం చంద్రబాబు**

2లో



# ఇక స్థానిక ప్రభుత్వాలు

ఎలాంటి మళ్లింపులు, వృధా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలని చెప్పాను. ఆ ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి' అని తెలిపారు. సిబ్బంది బదిలీలు ఎన్నడూ జరగనంత పారదర్శకంగా జరిపామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో సమూల మార్పులు తీసుకొచ్చామని, దీని ఫలితమే సమష్టి కృషితో పల్లెల్లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ విషయంలో ఎంతో కృషి చేస్తున్నారంటూ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణతేజకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందుతాయని భరోసా ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి ఇంకా ఏం చెప్పారంటే..

**ప్రజలకు మేలు చేయాలని..** 'నాకు పాలనాపరమైన అనుభవం లేకున్నా, ప్రజలకు మేలు చేయాలనే త్రికరణ శుద్ధి ఉంది. రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు నిధులు అందిస్తు న్నాం. గతంలో అవి కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతమయ్యేవి. దీనిని క్రమంగా అధిగమిస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే సర్పంచ్‌ల ఆత్మగౌరవం నిలిపేలా జాతీయ పండుగలైన రిపబ్లిక్‌డే, ఆగస్టు 15కు ఖర్చు చేసేందుకు నిధులు పెంచాం. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవం ఇస్తున్నాం. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసింది. వాటి నిధులను ఇష్టానికి వాడేసింది. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు, వాటికి రావలసిన నిధులను నేరుగా వాటి ఖాతాల్లోనే వేశాం. రూ.1,121 కోట్ల ఆర్థిక సంఘం నిధులను అందించడం గొప్ప విషయం.

**కూలీలనడం బాగోలేదు..** ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారిని కూలీలు అని పిలవడం మనసును కలిచివేస్తోంది. గ్రామాల అభివృద్ధి చోదకులుగా పనిచేస్తున్న వారిని అలా పిలువడం అంత బాగా లేదు. కూలీ అనే పదం బ్రిటిషవారు భారతీయులతో వెట్టిచాకిరి చేయించుకునేందుకు ఉపయోగించిన పదం. దానిని ఇప్పుడు మనం ఉపయోగించడం సమంజసం కాదు. కూలీ అంటే చాకిరీ చేసేవారుగా అనిపిస్తోంది. ఇక నుంచి ఉపాధి శ్రామికులు లేదా నేస్తాలుగా పిలుద్దాం.

**కలప పెంచుదాం.. దేశానికి సేవ చేద్దాం...** భారతదేశం ఏటా రూ.20 వేల కోట్ల కలపను దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చవుతోంది. దేశీయ అవసరాలకు ఈ కలపను దేశీయంగానే అందించే ఏర్పాటు చేస్తే ఇటు పంచాయతీలకు ఆర్థిక వృద్ధితోపాటు విదేశీ మాదకద్రవ్యం ఖర్చు కాకుండా కాపాడి దేశసేవ చేసిన వాళ్లమవుతాం. పం చాయతీల్లో విలువైన ఖాళీ స్థలాల్లో కలప పెంచేందు కు ప్రోత్సహిస్తాం. దీనివల్ల పచ్చదనంతో పాటు ఆదా యం కూడా సమకూరుతుంది. పంచాయతీలకు గతం లో ఆదాయం ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చేవారు. దా నిని తొలగించి జనాభా ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చే ఏర్పాట్లు చేశాం. ఇంటి పన్నుల వసూళ్లు పెరిగాయి. 9 నెలల్లో రూ.800 కోట్లు వసూలైనట్లు లెక్కలు చెబుతున్నాయి.

**ఉగ్రదాడి అమరులకు నివాళులు...**

కశ్మీర్‌లో పేలిన తూటా దేశాన్ని కన్నీరు పెట్టేలా చేసిందని, ప్రతి ఒక్కరూ ఆవేదన చెందారని పవన్ అన్నారు. కార్యక్రమంలో ముందుగా పహల్గాం ఉగ్ర దాడిలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన సుమారు 15 విభాగాల్లో వివిధ స్థాయుల్లో ఉత్తమ పనితీరు కనబరచిన 74 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఆ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను పవన్ కల్యాణ్ తిలకించారు. కార్యక్రమంలో శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏపీఎసఆర్‌డీపీఆర్ కమిషనర్ ముత్యాలరాజు, గుంటూరు, అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, వినోద్ కుమార్, టీఎస్ చేతన్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్‌కుమార్, ఈఎన్‌సీలు బాలూనాయక్, గాయత్రీదేవి, ఇతర ఉన్నతాధికారులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పాపారావు పాల్గొన్నారు.

**భూమి లేకుండా అభివృద్ధి ఎలా?**

రాష్ట్రంలోని అన్ని పంచాయతీల ఆస్తులు, భవనాలు, అన్యాక్రాంతమైన భూములపై సమగ్ర ఆడిట్ జరగాలి. నేను ఇటీవల రైల్వేకోడూరు నియోజకవర్గం మైసూరావారిపల్లెకు వెళ్లినప్పుడు ఆ గ్రామంలో క్రీడా స్థలం ఏర్పాటుకు పంచాయతీ వద్ద భూమి లేదని చెప్పారు. నాకు ఆశ్చర్యం కలిగింది. తర్వాత నా సొంత నిధులతో ప్రైవేటు స్థలం కొనుగోలు చేసి అందించాం. పంచాయతీకి భూమి లేకుంటే అభివృద్ధిలో ఎలా ముందుకెళ్లగలం? గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలే కాదు.. జాతి సమగ్రతకు నిండు రూపాలు కావాలి. ప్రతి గ్రామంలో ఎవరెవరివో విగ్రహాలు పెడుతున్నారు. అలా కాకుండా ప్రతి పంచాయతీలోనూ ఓ జాతీయ సమగ్రతకు ప్రాంగణం, అందులో జాతీయ సమగ్రత స్తూపం ఉండాలి. ఇక్కడ దేశం కోసం, దేశ ఐక్యత కోసం పనిచేసిన వారి ప్రతిరూపాలు ఉండాలి. దీనిపై ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తే.. కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా. అవసరమైతే ప్రధాని మోదీతో చర్చిస్తా. సర్పంచ్‌లకు గౌరవ వేతనాలు పెంచాలని సంఘం నేత పాపారావు కోరారు. పరిశీలించి పరిష్కరిస్తాం. మా ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10669 కోట్ల పనులు జరిగాయి. 13,326 గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను చక్కగా అమలు చేశాం. 4 వేల కి.మీ మేర సీసీరోడ్లు, 21,564 గోకులాలు, 12,950 నీటి తొట్టెలు, 20,286 పంట కుంటలను అతి తక్కువ కాలంలో పూర్తి చేయడం సమష్టి కృషికి నిదర్శనం. దీంతోపాటు అడవితల్లి బాటలో భాగంగా రూ.1,005 కోట్లతో 1069 కి.మీ మేర రోడ్లను వేసి డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి ముందడుగు వేస్తున్నాం.

# పాలనలో మానవీయకోణం

ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను వినియోగించినా, పాలనలో మానవీయ కోణం అత్యంత ముఖ్యమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్ పాలనను ప్రజలకు అందించాలని చెప్పారు. స్మార్ట్ పాలనకు '4.ఓ'లో అత్యంత ప్రా?ధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ప్రభుత్వశాఖాధిపతుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల ఏఐ వర్క్‌షాపును సీఎం చంద్రబాబు ప్రారంభించారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" అంశంపై జరిగిన వర్క్‌షాపలో అధికారులకు పలు సూచనలు చేస్తూ సీఎం ప్రసంగించారు. పాలనలో ఏఐకు అధిక ప్రాధాన్యం ఇస్తూనే మానవీయ కోణంలో ప్రజలకు సేవలందిస్తామని, సంక్షేమాన్ని అమలు చేస్తామని సీఎం చెప్పారు. ఏఐ ఆధారిత స్మార్ట్ పాలనా వ్యవస్థ వల్ల రియల్ టైమ్‌లో వేగవంతమైన సేవలు అందుతాయని తెలిపారు.

**ఇంటర్నెట్ కోసం ఎదురు చూసే రోజులవి** టెక్నాలజీలో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఒకప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ కోసం ఎదురు చూసేవారమని, 2 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సేవలు దొరకడమే గగనమయ్యేదని గత రోజులను గుర్తుచేశారు. ఆ దశ నుంచి వేగవంతమైన ఇంటర్నెట్ సేవలతో కూడిన పాలన అందించే స్థాయికి ఎదిగామని చెప్పారు. ఇప్పుడు డేటా ఆధారిత పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ముప్పయి ఏళ్ల క్రితం చేసిన ప్రయత్నంతో నేడు టెక్నాలజీలో ఏపీ కీలకంగా ముందుందని అన్నారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్ట్‌పలు రూ. 30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని చంద్రబాబు చెప్పారు. దీంతో .. ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందని చెప్పారు.

**వేగంగా భూ రికార్డుల డిజిటలైజేషన్** భూ రికార్డుల డిజిటలైజేషన్ కార్యక్రమం వేగవంతంగా చేపట్టాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అత్యధికంగా.. 75 శాతం భూములకు చెందినవే ఉన్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ వ్యవస్థల్లో మేథోసంపత్తి ఉన్నవారు ఉన్నా ఇంకా పాత విధానంలోనే పాలన జరుగుతోందని, ఈ పంథాను అధికారులు మార్చుకోవాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు రోజుల పాలనాధికారుల ఏఐ వర్క్‌షాప్ దేశానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.

# కమీషన్ల కిక్కు జగన్ జేబులోకే

వెల్లడించింది. ఆయన... ఈ మొత్తాన్ని రాజ్ కసిరెడ్డికి అందించేవారని... అక్కడి నుంచి మిథున్‌రెడ్డి, సాయిరెడ్డి, బాలాజీ(భారతీ సిమెంట్స్), వైఎస్ అనిల్ రెడ్డిలకు చేరేవని తెలిపింది. వీరి ద్వారా వివిధ రూపాల్లో... అంతిమంగా అప్పటి సీఎం జగన్‌కు కమీషన్లు చేరేవని 'సిట్' వెల్లడించింది. వ్యక్తిగత, రాజకీయ లాభాల కోసం మద్యం వ్యాపారం నడపడాన్ని రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణంగా అభివర్ణించింది. ఈ స్కామ్‌లో 300 నుంచి 400కోట్ల మేర అనుమానాస్పద లావాదేవీలు గుర్తించామని, మరింత లోతుగా వ్యవహారం తేల్చేందుకు కీలకమైన వ్యక్తుల కస్టడీ ఎంతో అవసరమని తెలిపింది. మద్యం కుంభకోణం కేసులో ఎనిమిదో నిందితుడిగా ఉన్న బూనేటి చాణక్యను అరెస్టు చేసిన సిట్ అధికారులు... ఆయన రిమాండ్ రిపోర్టులో అనేక సంచలన అంశాలు పొందుపరిచారు. ఆ నివేదిక ప్రకారం... వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే... 2019 ద్వితీయార్థంలో హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హెూటల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో ఒక భేటీ జరిగింది. మద్యం కుంభకోణానికి అక్కడే బీజం పడింది. తెలుగు రాష్ట్రాల్లోని మద్యం డిస్టిలరీస్ యజమానులను భేటీకి పిలిపించారు. ఏపీకి లిక్కర్ సరఫరా చేయాలంటే కనీసం 12శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేశారు. ఇందుకు కొందరు అంగీకరించారు. మరికొందరు నిరాకరించారు. కమీషన్లు ఇచ్చేందుకు సమ్మతించిన వారికి మాత్రమే ఆర్డర్లు ఇచ్చి... ఆ సరుకునే ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అందుబాటులో ఉంచారు. ఈ వసూళ్లను సుమిత్ అనే వ్యక్తి పర్యవేక్షించారు. తర్వాత. చాణక్య రంగంలోకి దిగారు. చాకచక్యంగా, పకడ్బందీగా... వివిధ పేర్లతో అంతర్జాతీయ ఫోన్ నెంబర్లు, కాలింగ్ యాప్స్, వీపీఎన్‌లు వాడుతూ డిస్టిలరీస్ యజమానులతో లావాదేవీలు జరిపారు. వ్యాపారులకు బేవరేజెస్ కార్పొరేషన్ నుంచి చెల్లింపులు చేసిన వెంటనే చాణక్య నుంచి ఫోన్లు వెళ్లేవి. తర్వాత రెండు రోజుల్లో కమీషన్ ముట్టచెప్పాల్సిందే. లేదంటే... తదుపరి ఆర్డర్లు ఆపేసేవారు. 12 శాతంతో మొదలైన వసూళ్లు 20శాతం వరకూ చేరాయి. నెలవారీ కమీషన్ల మొత్తం రూ.50కోట్ల నుంచి రూ.60 కోట్లకు చేరింది. ఈ డబ్బులు బులియన్ వ్యాపారాలు, బోగస్ కంపెనీలు, హవాలా మార్గాల ద్వారా ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌కు చేరాయి. బంగారు నాణేలు, గార్మెంట్స్, ప్రచార వస్తువుల పేరుతో జీఎసటీ ఇన్వాయిసలు తీశారు. కానీ... అవేవీ రవాణా కాలేదని టోల్‌గేట్ డేటా ద్వారా తెలింది.

**కమీషన్లు ఇస్తేనే...** జగన్ హయాంలో ఆదాన్ సుప్రీం, బ్రిలియంట్ బ్లెండ్, దారు హౌస్ బ్రాందీ, మాన్షన్ హౌస్(తిలక్ నగర్) మద్యాన్ని పుష్కలంగా విక్రయించారు. బాగాపేరున్న మెక్ డోవల్స్, ఇంపీరియల్ బ్లూ వంటివి పూర్తిగా ఆపేశారు. కమీషన్లు ఇచ్చేందుకు నిరాకరించడమే దీనికి కారణం. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2018-19లో మెక్‌డోవల్స్ బ్రాందీ 22.7 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. 2023-24నాటికి 5 లక్షల యూనిట్లకు పడిపోయినట్లు 'సిట్' తెలిపింది. ఇంపీరియల్ బ్లూ విస్కీ 20లక్షల నుంచి 7లక్షల యూనిట్లకు.. కింగ్‌ఫిషర్ బీరు కోటి నుంచి 11.8లక్షల యూనిట్లకు తగ్గిపోవడానికి కమీషన్లు చెల్లించక పోవడమే కారణమని వివరించింది.

**చాణక్యకు రిమాండ్**

మద్యం కుంభకోణంలో మరో నిందితుడికి న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ కేసులో ఎనిమిదో నిందితుడు, రాజ్ కసిరెడ్డి తోడల్లుడు బూనేటి చాణక్య అలియాస్ ప్రకాశ్‌ను సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ తరఫున జేడీ రాజేంద్రప్రసాద్ వాదనలు వినిపించారు. మద్యం కుంభకోణంలో మొత్తం నగదు వ్యవహారాలను చాణక్య చక్కబెట్టారని, మద్యం డిస్టలరీస్ నుంచి కమీషన్లు వసూలుచేసి రాజ్ కసిరెడ్డికి వేర్వేరు మార్గాల ద్వారా చేర్చేవారని వివరించారు. వాదనలు విన్న న్యాయాధికారి పి.భాస్కరరావు... చాణక్య తరఫున్యాయవాదిని వాదనలు వినిపిస్తారా అని అడిగారు. వాదనలు వినిపించనని ఆయన చెప్పడంతో చాణక్యకు వచ్చేనెల 6 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆయనను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

## ఉగ్రవాదుల్ని ఏరిపారేయాలి

ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదనరావు, విశాఖకు చెందిన చంద్రమౌళి మృతదేహాలను ఆయన గురువారం సందర్శించి నివాళులర్పించారు. కావలిలో జరిగిన కార్యక్ర మంలో పవన్‌తోపాటు మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, కావలి, సర్వేపల్లి, ఉదయగిరి ఎమ్మెల్యేలు వెంకటక్రిష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకార్ల సురేశ్.. పాల్గొన్నారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ... భార్య, పిల్లల కళ్లెదుటే మధుసూదన్‌రావును ఉగ్రవాదులు అతికిరాతకంగా కాల్చి చంపారని, ఈ ఘటన ఎలా జరిగిందో వాళ్ల కుటుంబ సభ్యులు చెబుతుంటే తనకేపేగులు మెలపెట్టినట్టుగా ఉంద న్నారు. కాగా, ఉగ్రవాద చర్యల వల్ల నష్టపోయిన కటుంబాలకు కూటమిప్రభుత్వం అండగా ఉంటుం దని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం ప్రకటించినట్లు చెప్పారు. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి ఘటనను చీకటి రోజుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అభివర్ణించారు. పరామర్శించిన వారిలో ఎస్పీ క్రిష్ణకాంత్, మాజీ ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి, బీజేపీ, జనసేనతోపాటు వామపక్ష పార్టీల నాయకులు ఉన్నారు. అనంతరం మధుసూదనరావు అంతిమ యాత్రను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు.

**చంద్రమౌళి కుటుంబానికి పవన్ పరామర్శ** పహల్గాం ఘటనలో మృతిచెందిన విశాఖ వాసి చంద్రమౌళి కుటుంబాన్ని పవన్‌కల్యాణ్ గురువారం రాత్రి పరామర్శించారు. ఆయన రాత్రి 8.15 గంటలకు విమానంలో విశాఖకు వచ్చారు. ముందుగా జిల్లా పరిషత్ జంక్షన్ దగ్గరున్న కనకదుర్గ ఆస్పత్రిలో చంద్రమౌళి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అక్కడి నుంచి పాండురంగాపురంలో ఉన్న చంద్రమౌళి నివాసానికి వెళ్లి ఆయన భార్య నాగమణి, కుటుంబీకులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# కుప్పంలో క్యాంపు రాజకీలు

**రహస్య శిబిరాలు** అధికార, ప్రతిపక్ష పార్టీలు కౌన్సిల్‌పై పట్టుకోసం క్యాంపు రాజకీయాలకు తెరతీశాయి. టీడీపీకి చెందిన మొత్తం 10 మంది సభ్యుల్లో ఒకరిద్దరు తప్ప మిగిలినవారంతా గురువారం ఉదయానికల్లా రహస్య క్యాంపులకు వెళ్లిపోయారు. వీరి వ్యవహారాలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ స్థానికంగానే ఉండి పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు వైసీపీలోని ఒకరిద్దరు కౌన్సిలర్లు తప్ప.. మిగిలిన వారిని ఎంపీ మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక క్యాంపునకు తరలించారు. రెండు శిబిరాలు ఎన్నికలకోసం మోహరించాయి. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో కలిసి టీడీపీకి ప్రస్తుతం 11 మంది కౌన్సిలర్లు ఉన్నట్టు లెక్క. కోరం ఉండాలంటే మరో ముగ్గురు కౌన్సిలర్లు అవసరమవుతారు. ఈ ముగ్గురిని తప్పనిసరిగా వైసీపీనుంచే తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం మూడు గ్రూపులుగా విడిపోయిన టీడీపీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే వీరి ప్రయత్నాలు ఫలించినట్లు సమాచారం. ఇక వైసీపీ కూడా ఒక్కరిని కూడా చేయిజారి పోకుండా చూడాలని జాగ్రత్త చర్యలకు దిగింది. ఇందులో భాగంగానే ఇప్పటికే ముప్పావువంతుపైగా కౌన్సిలర్లను రెండు గ్రూపులుగా రహస్య శిబిరాలకు తరలించారు. మిగిలిన ఒకరిద్దరిపై సామదానభేద దండోపాయాలు ప్రయోగిస్తున్నట్టు చెబుతున్నారు.

**సీల్డ్ కవరే ఫైనల్** ఎలాగైనా సరే, మున్సిపల్ చైర్మన్ సీటును కైవసం చేసుకుంటామన్న ధీమా అధికార టీడీపీలో కనిపిస్తోంది. అందుకే, ఈ పార్టీలో ఆ సీటుకోసం ముగ్గురు పోటీ పడుతున్నారు. 19వ వార్డు కౌన్సిలర్ జిమ్ దాము, 20 వార్డు కౌన్సిలర్ ఎస్.సోమశేఖర్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. 5వ వార్డు కౌన్సిలర్ సెల్వరాజ్ కూడా రంగంలో ఉన్నారు. రెండ్రోజుల కిందట ఒక టీడీపీ ముఖ్య నేత ఇంట్లో జరిగిన సమావేశానికి టీడీపీకి చెందిన 10 మంది కౌన్సిలర్లు హాజరైనట్లు తెలిసింది. చైర్మన్ పదవిని ఆశిస్తున్న ఇద్దరు కౌన్సిలర్ల తరఫునుంచి వాదనలు జరిగినట్లు సమాచారం. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో తేల్చుకోవాలన్న నిర్ణయంతో సమావేశం ముగిసింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ బుధవారం రాత్రి కుప్పానికి చేరుకోగానే వైసీపీనుంచి వచ్చిన నలుగురు, మొదటినుంచీ టీడీపీలోనే కొనసాగుతున్న ఆరుగురు కౌన్సిలర్లతో విడివిడిగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయమే ఫైనల్ అని, ఈ విషయంలో వాదోపవాదాలకు తావులేదని స్పష్టం చేసినట్లు చెబుతున్నారు. మున్సిపల్ చైర్మన్‌గిరీ ఎవరిని వరించనుందన్న విషయంలో అధికార టీడీపీలో ఆదివారం సాయంత్రం దాకా సస్పెన్సు కొనసాగే అవకాశం ఉంది. మరోవైపు వైసీపీనుంచి ప్రస్తుత వైస్ చైర్మన్ హఫీజ్, మరో కౌన్సిలర్ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరి పర్యవేక్షణలోనే ఆ పార్టీ కౌన్సిలర్ల శిబిరాలు కూడా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ పోలీస్.. భేష్ !

పోలీసింగ్‌లో తెలంగాణ పోలీసులు దేశంలోనే ప్ర?థమ స్థానం సంపాదించుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. గురువారం పోలీసు ఉన్నతాధికారులు సీఎం రేవంత్‌ను కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కలిసి ఇండియా జస్టిస్ నివేదిక పూర్తి వివరాలను అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఇది తెలంగాణ పోలీసుల సమష్టి విజయమని, మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు. కాగా, రాష్ట్రంలోని ప్రతి పోలీసు యూనిట్‌లో పది మంది మహిళలకన్నా ఎక్కువున్న చోట సహస్ కమిటీలు ఏర్పాటు చేయాలని డీజీపీ జితేందర్ సూచించారు. తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఈ కమిటీలు పనిచేయాలన్నారు. డీజీపీ కార్యాలయంలో సహస్ కమిటీల రెండు రోజుల సదస్సును గురువారం డీజీపీ ప్రారంభించి మాట్లాడారు. మహిళా సిబ్బంది నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు స్వీకరించి న్యాయబద్ధంగా, వేగంగా పరిష్కరించాలని సూచించారు.

**పోలీసు కుటుంబాల నుంచి సివిల్స్‌కు ముగ్గురి ఎంపిక** పోలీసు సిబ్బంది కుటుంబాల నుంచి సివిల్స్‌కు ఎంపికైన ముగ్గురిని డీజీపీ జితేందర్ అభినందించారు. డీజీపీ కార్యాలయంలో గురువారం వారిని సత్కరించారు. డిచ్‌పల్లి హెడ్ కానిస్టేబుల్ గోవింద్ కుమారుడు సాయి చైతన్య సివిల్స్‌లో 68వ ర్యాంకు, డీజీపీ కార్యాలయంలో డీఎస్పీగా పనిచేస్తున్న వేణుగోపాల్ కుమారుడు కౌశిక్ నర్సింహ 225వ ర్యాంకు, అసెంబ్లీలో చీఫ్ మార్షల్‌గా పనిచేస్తున్న కరుణాకర్ కుమారుడు టి.సూర్యతేజ 779వ ర్యాంకు సాధించారు.

# ఉత్తమ పంచాయతీగా మాల్

ప్రధాని మోదీ చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా మాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వైవీ రాజు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును అందుకున్నారు. బిహార్‌లోని మదుబన్ నగరంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద ఎంపికైన ఉత్తమ గ్రామా ల కార్యదర్శులకు అవార్డులను ప్రదానం చేశారు. అవార్డుతో పాటు కోటి రూపాయల నగదు బహుమతి గ్రామానికి అందనుంది. గత నెలలో కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించింది. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్న అధికారులను అభినందించి, గ్రామాన్ని ఈ అవార్డుకు ఎంపిక చేసింది. మాల్ గ్రామానికి అవార్డు రావడం తమపై మరింత బాధ్యతను పెంచిందని ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రాజు అన్నారు. వీరి వెంట డీఎల్‌పీవో సాధన ఉన్నారు.

# ఐటీ భవనాలన్నీ ఖాళీ!

### నామమాత్రపు ఉద్యోగులతో విప్రో నిర్వహణ
### హామీ నెరవేర్చలేదని భూమి రిజిస్ట్రేషన్ ఆపిన ప్రభుత్వం
### రుషికొండ ఐటీ పార్కులో భూములు తీసుకుని
### కార్యకలాపాలు ప్రారంభించని కంపెనీలెన్నో...
### భవనాలు ఖాళీగా ఉంచి కాలక్షేపం

విశాఖపట్నంలో ఐటీ భవనాలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. దశాబ్దాల క్రితమే ప్రభుత్వం కేటాయించిన భూములు తీసుకున్న కంపెనీలు వాటిల్లో కార్యకలాపాలు మాత్రం ప్రారంభించడం లేదు. ఈ జాబితాలో పెద్దపెద్ద సంస్థలు కూడా ఉండడం గమనార్హం. ఒక్క రుషికొండ ఐటీ పార్కులోనే సుమారు 2 లక్షల చ.అ. విస్తీర్ణం ఖాళీగా ఉంది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం నుంచి భూములు తీసుకున్న పలు ఐటీ సంస్థలు దశాబ్దం దాటినా ఆ హామీని నెరవేర్చకుండా భవనాలను ఖాళీగా ఉంచేశాయి. కొన్ని సంస్థలైతే తీసుకున్న భూముల్లో భవనాలు నిర్మించి అక్కడితో పని అయిపోయినట్టు చేతులు దులుపుకొన్నాయి. 2006లో విశాఖ నగరం నడిబొడ్డున ఏడు ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం విప్రో టెక్నాలజీసకు కేటాయించింది. అందులో 6,200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆ సంస్థ హామీ ఇచ్చింది. చాలాకాలం పాటు ఆ భూమిని ఖాళీగా ఉంచిన విప్రో...ఆ తరువాత నాలుగు ఎకరాల్లో ఆరు అంతస్థుల భవనాన్ని నిర్మించింది. దానిని కూడా ఖాళీగా ఉంచింది. విశాఖ ఎంపీగా పురందేశ్వరి ఉన్న సమయంలో నాటి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుతో కలసి ఆ భవనాన్ని సందర్శించారు. వెంటనే ఆపరేషన్లు ప్రారంభించి, ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే భూ కేటాయింపు రద్దు చేస్తామని హెచ్చరించారు. దాంతో అప్పటికప్పుడు 300 మందితో కార్యకలాపాలు ప్రారంభించారు. పక్కనే ఉన్న మూడు ఎకరాల్లో ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) ఏర్పాటుకు దరఖాస్తు చేయగా2014లో కేంద్రం అనుమతి ఇచ్చింది. అందులో కూడా ఎటువంటి కార్యకలాపాలు చేపట్టలేదు. ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీని పూర్తి చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం విప్రోకు భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపేసింది. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. అందులో కొన్ని (2, 5, 6) అంతస్థులను ఆరేళ్ల క్రితం 2019లో ఒమిక్స్ ఇంటర్నేషనల్ (పల్సస్) సంస్థకు అద్దెకు ఇవ్వగా వారు దాదాపు వెయ్యి మందికి ఉపాధి కల్పించారు. అయితే అక్కడి నుంచి ఐటీ ఉత్పత్తులను విదేశాలకు రాయితీపై ఎగుమతి చేసుకునే అవకాశం లేకపోవడంతో ఆ సంస్థ కూడా కొద్ది కాలానికే ఖాళీ చేసి వెళ్లిపోయింది. ఒమిక్స్ అద్దెకు తీసుకున్న భవనం సెజ్ పరిధిలో లేకపోవడమే దీనికి కారణం. అంతకుముందు విప్రోతో లీజు ఒప్పందానికి ఒమిక్స్ యత్నించింది. ఆ భూమి విప్రో పేరుతో లేదని రిజిస్ట్రేషన్ల శాఖ తిరస్కరించింది. దాంతో ఒమిక్స్ ఆ ప్రాంగణం ఖాళీ చేసింది. తాజాగా ఈ నెల మొదటి వారంలో తమను మోసం చేశారంటూ విప్రోపై ద్వారకానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టింది. విదేశాలకు ఐటీ ఎగుమతులు చేసుకునే అవకాశం లేకపోవడంతో దాదాపు రూ.200 కోట్ల వరకు నష్టపోయామని ఆరోపించింది. ప్రస్తుతం విప్రో చేతిలో ఏడు ఎకరాలు ఉండగా, నామమాత్రపు ఉద్యోగులతోనే నడుస్తోంది.

**రుషికొండలోనూ ఇదే పరిస్థితి** రుషికొండ హిల్ నం.2లో కలర్ చిప్స్‌కు 2 ఎకరాలు, మిరాకిల్‌కు 2 ఎకరాలు, ఆ పక్కనే మరో సంస్థకు 3 ఎకరాలు కేటాయించారు.

# రామరాజ్యాన్ని తలపించిన శోభమ్మపాలన.

## చెరిగిపోని అభివృద్ధి సంక్షేమం శోభమ్మ సొంతం.

**సిరివెళ్ల(పల్లె వెలుగు) శిరివెళ్ల :-** ఆళ్లగడ్డ నియోజకవర్గం లో రామ రాజ్యాన్ని తలపించిన భూమా శోభా నాగిరెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం పార్టీలకతీతంగా అందించారని సీనియర్ టిడిపి నేత సూరా రామ, టిడిపి స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. దివంగత మహా నాయకురాలు మాజీ శాసనసభ్యురాలు భూమా శోభ నాగిరెడ్డి గారి 11 వ వర్ధంతి సందర్భంగా శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని పెద్దమ్మ మోరీ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై శోభమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శోభమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రజలకు అండదండగా, అభివృద్ధి ధ్యేయంగా రామరాజ్యం తలపించేలా పాలన అందించి చెరిగిపోని అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కుల మత పార్టీలకు అతీతంగా తన సొంత కుటుంబంలా భావించి సంక్షేమ పథకాలు అందించారని సూర రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య తెలిపారు. భూమా దంపతులను ఆదర్శంగా తీసుకొని నేడు భూమా అఖిలప్రియ గారు ఆళ్లగడ్డను ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ టిసి మెంబర్ కొత్తపేట జిక్రియా కొత్తపేట బి.రహిమాన్ ఎం.రసూల్ ఎం. ఇర్ఫాన్ ఎంబిలాల్ సిహెచ్ నవీన్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు



# చైత్ర బహుళ ఏకాదశిని వరూధిని ఏకాదశి అని పిలుస్తారు.



**మంత్రాలయం ఏప్రిల్ 24 పల్లె వెలుగు (ప్రతినిధి)** భవిష్యోత్తర పురాణంలో శ్రీకృష్ణుడు ధర్మరాజుకు వరూధినీ ఏకాదశి వ్రత మహిమను గురించి చెప్పడం జరిగింది. ధర్మరాజా వరూధినీ ఏకాదశి వ్రతం పాటించడం వలన స్త్రీలు మాంగల్య బలాన్ని పొందుతారు. పురుషులు సత్ప్రవర్తననూ, సంఘంలో గౌరవాన్నీ, ధన సంపదలనూ పొందుతారు. అంతే కాదు వరూధినీ ఏకాదశి వ్రతం ఆచరించడం పదివేల సంవత్సరాలు తపస్సు చేయడం తో సమానమైనది. సూర్య గ్రహణ సమయం లో సువర్ణదానం చేసినంత పుణ్యం లభిస్తుంది. మాంధాత వరూధినీ ఏకాదశిని పాటించడం వలనే కష్టాలనుండీ బయటపడ్డాడు. అని స్వయంగా కృష్ణ భగవానుడే వరూధిని ఏకాదశి మహిమను కొనియాడాడు. పరమపావనమైన ఈరోజున ఇంటిలో లక్ష్మినారాయణులను భక్తితో పూజించి, పాలను నైవేద్యంగా ఉంచి, విష్ణు సహస్రనామములను, విష్ణు అష్టోత్తరములను పారాయణ చేసి, పాలు, పండ్ల వంటి సాత్వికాహారం తీసుకొని ఉపవాసం ఉండాలి. ఈరోజున నిత్యపూజలు, ఉపవాసాది కార్యక్రమములను చేయడం ద్వారా విశేషమైన సిరిసంపదలు కలుగుతాయి, సమస్త పాపముల నుండి విడివడి వైకుంఠ ప్రాప్తిని పొందుతారు. ఏకాదశి రోజున ఉపవసించి, దైవదర్శనం చేసుకుని జాగరణను పాటించేవారు ఇహలోకం లో సకల శుభాలనూ పొందగలరు. వారికి పరలోకం లోనూ సద్గతులు సంప్రాప్తిస్తాయి. ప్రత్యేకించి ఈ వరూధిని ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే సహస్ర గోదాన ఫలితం లభిస్తుంది.ర

## వేసవి సెలవులు ప్రారంభం

**కొత్తపల్లి పల్లె వెలుగు** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ముగిశాయి. దీంతో వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయని ఎంఈఓ-2 ఇనాయతుల్లా గురువారం తెలిపారు. వెసవి సెలవులు ఈనెల 24 వ తేదినుంచి మే నెల జూన్ నెల 11 వ తేదీవరకు ఉంటాయని తెలిపారు. జూన్ 12 వతేదిన పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని తెలిపారు. విద్యార్థులు వెసవి సెలవుల్లో బయట తిరగకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల, వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని వెల్లడించారు.

# బీసీ కార్పొరేషన్ నిధులలో లబ్ధిదారులకు న్యాయం చేయాలి..



## తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట ప్రచార కార్యదర్శి వేంపేట రాంబాబు

(విజయవాడ) తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని బీసీల అభివృద్ధికి బీసీల సంక్షేమానికి ఎంతో తోడ్పాటు అందిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు యువనేత ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు నిరంతరం బీసీల అభివృద్ధికి పాటుపడుతున్నారని కానీ మొన్న నిధులలో బీసీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇబ్బందులు గురవుతున్నారని ఈరోజు గురువారం ఉదయం బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ కి మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు... అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బీసీ అభివృద్ధికి కృషి చేస్తా ఉంటే బ్యాంకర్లు స్థానిక అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీసీ లబ్ధిదారులను ఏబిసిడి వర్గీకరణ చేసి బ్యాంకర్లకు అప్పగించడం జరిగిందని ఈ విధానంతో లబ్ధిదారుడి బ్యాంక్ అకౌంటు ఒక బ్యాంకులో ఉంటే ఏబిసిడి వర్గీకరణ ద్వారా ఇబ్బందులకు గురవుతున్నాడని అటువంటివి కాకుండా లబ్ధిదారునికి ఏ బ్యాంకులో అకౌంట్ ఉంటే అక్కడే నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు... అలాగే బీసీ భవనాలకు నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరారు... అడుగు స్పందించిన బీసీ సంక్షేమ మరియు చేనేత శాఖ మాత్యులు సవితమ్మ వెంటనే కర్నూలు జిల్లా బిసి కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ తో అలాగే సంబంధిత అధికారులతో అందరితో ఫోన్లోనే వెంటనే మాట్లాడడం జరిగింది.. లిఈ కార్యక్రమంలో



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు కుమ్మరి రామకృష్ణ, ఏం బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శివన్న, తెలుగుదేశం పార్టీ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పీజీ వెంకటేష్, ఎమ్మిగనూరు బీసీ సంక్షేమ సంఘం నాయకులు అల్వాల తిరుమల్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు రవికుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ యాదవ్, బీసీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరంలో వరూధిని ఏకాదశి పర్వదిన భజనకార్యక్రమం



**కొత్తపల్లి పల్లె వెలుగు** కృష్ణానదీ తీరంలో, సప్తనదీ సంగమ ప్రాంతంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ప్రాచీన సంగమేశ్వరాలయంలో చైత్రబహుళ ఏకాదశి గురువారం వరూధిని ఏకాదశి సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు భజన బృందం ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమం చేపట్టారు. ముందుగా వినాయకుడి శ్లోకంతో భజన కార్యక్రమం మొదలు పెట్టి శివపార్వతుల భక్తిగీతాలు ఆలాపించారు. దీంతో ఆలయంలో శివనామస్మరణ అలుముకున్నది. కార్యక్రమంలో భజన బృందం సభ్యులు రాజేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బేవరేజస్ కార్మికుల జీవితాలతో చెలగాటం





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 .పల్లె వెలుగు** ):ఐఎంఎల్ఎల్ డిపోలో పని చేస్తున్న కార్మికుల కడుపు గొట్టాలని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్ అధికారం ఉంది కదా అని జిల్లా అధికారులను అడ్డుపెట్టుకుని ఇంటర్వ్యూలు లేకుండా ఒక్కొక్కరి నుండి డబ్బులు దండుకొని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన న్యాయ శాఖ మంత్రి ఫరూక్, తమ అనుచరుల తో చేస్తున్న ఆగడాలను సిఐటియు గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, రాజకీయ జోక్యాన్ని వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి, ఏసు రత్నం, ఏ. నాగరాజు, పట్టణ అధ్యక్షులు దర్శనం. లక్ష్మణ్,జిల్లా కార్యదర్శి వెన్న బాలవెంకట్, బేవరేజెస్ హమాలి యూనియన్(సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం మదన్ మోహన్ డిమాండ్ చేశారు.ముందుగా ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన నిర్వహించి డిఎం కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐ. ఎం.ఎల్ డిపో లో అక్రమంగా 36 మంది కార్మికులను చేర్పిస్తూ ఇప్పటికే10 -15 -20 సంవత్సరాలుగా కార్మికుల కడుపు కొడుతున్నారని ఆరోపించారు.స్థానిక న్యాయశాఖ మంత్రి ఫరూక్ జిల్లా అధికారులతో ఒక కమిటీ వేయించి అందులో జిల్లా జాయింట్ కలెక్టర్ చైర్మన్ గా ఉంటూ డిఆర్ఓ,ఆర్డిఓ , అసిస్టెంట్ లేబర్ కమిషనర్, డిఎం అండ్ హెచ్ ఓ మరియు డిపో మేనేజర్ కమిటీ సభ్యులుగా నోటిఫికేషన్ విడుదల చేశారు. నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం దాదాపు 170 మంది ఎలాంటి పని లేని కార్మికులు నిరుద్యోగులు అప్లై చేసుకున్నారని ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండా అనుచరులు 36 మంది కార్మికుల వద్ద 3 లక్షల 50 వేల రూపాయలు నుండి 4లక్షల 50 వేల రూపాయలు వసూలు చేసి కోటి రూపాయలకు పైగా అవినీతికి పాల్పడి ఐఎంఎల్ కంపెనీలో ఎక్కిస్తున్నారన్నారు.మిగిలిన 140 మంది అప్లై చేసుకున్న కార్మికుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.రాష్ట్ర మంత్రి ఫరూక్ ,ఆయన కుమారుడు ఎన్ ఎం డి ఫిరోజ్,ఆయన ప్రధాన అనుచరుడు మిద్దె పెద్ద హుసేని అవినీతికి పాల్పడినట్లు వారు విమర్శలు చేశారు. గత వైసిపి ప్రభుత్వ హాయంలో ఉన్న కార్మికులకు ఇక్కడ పని లేక పోవడంతో స్థానిక మాజీ శాసనసభ్యులు రవిచంద్ర కిషోర్ రెడ్డి ,పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి తమ అనుచరులను చేర్చుకోవాలని పంపిస్తే అక్కడ పనిచేసే కార్మికులు పని తక్కువ గా ఉందని అదనంగా మరో 36 మందిని పనిలోకి తీసుకుంటే మా కుటుంబాలు రోడ్డున పడతాయని చెప్పడంతో వాళ్లు అక్కడి నుంచి వెళ్లి ఏలాంటి ప్రెజర్ చేయలేదు , రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా హమాలీలు పనిచేస్తుంటే పని ఎక్కువైనప్పుడు అదనంగా కార్మికులు కావాల్సి వస్తే అక్కడ ఉన్నటువంటి మేస్త్రి కార్మికులు నిర్ణయం తీసుకొని అదనంగా తీసుకున్న అవకాశం ఉంటుంది కానీ వాటికి భిన్నంగా ఇప్పుడున్న టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కాకముందుకే ఇటువంటి పెద్ద ఎత్తున కోట్ల రూపాయలకు అవినీతికి పాల్పడడం కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అధికారులపై ఒత్తిడి తెచ్చి చేర్పిస్తున్నారని ఆరోపించారు. అధికారులు నోటిఫికేషన్ ఇచ్చి ఎలాంటి ఇంట ర్వ్యూ లు, ఎంపిక చేయకుండా కేవలం మంత్రి ఇచ్చిన పేర్లనే ఎంపిక చేసినట్లు చూపించారాని అలా ఏ పద్ధతి అందులో ఎక్కువ శాతం నాన్ లోకల్ వాళ్లు ఉన్నారన్నారు. 40 సంవత్సరాలు పై బడిన వారిని తీసుకోవద్దని చెప్పుతూనే ప్రస్తుతం తీసుకున్న వారిలో 40 ఏళ్ల పైబడిన వారిని కూడా తీసుకున్నారని వారు వివరించారు. న్యాయం చేయాల్సిన న్యాయ శాఖా మంత్రి ఫరూక్ అన్యాయం చేస్తే ఎలా రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అలా కాకుండా తమ నియోజకవర్గంలోనే తనే అన్యాయం చేయాలని చూస్తే ఎలా అని ప్రశ్నించారు. అన్యాయమే పరమావదిగా ఉంటే అన్యాయ శాఖ మంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని, బేవరేజస్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 36 మంది కాకుండా పనికి తగ్గట్టుగా హమాలీలను తీసుకోవాలని డిమాండ్ చేశారు.మద్యం అమ్మకాల్లో గత వైసీపీ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని సిట్ అధికారులతో విచారణ జరిపించి జైళ్లలో పెడుతున్నారే... మరీ కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల కాలంలోనే కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతుంటే స్పందించకపోవడం ఏమిటి ? దీంట్లో సీఎం చంద్రబాబు నాయుడు కి కొల్లు రవీంద్ర కి వాటాలను పంపించాల్సి వస్తుందని లో ఐ ఎం ఎల్ డిపో లో కార్మికుల నియామకాల్లో జరిగిన అవినీతిపైన ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. ఈ విషయం పై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించాలని వారు కోరారు. కార్మికులు పనిలో చేరిన తర్వాత కూటమిలో మిగిలిన పార్టీలకు జనసేన, బిజెపి పార్టీలకు కూడా ఎంతో కొంత డబ్బులు ముట్ట చెప్పాల్సి ఇవ్వాల్సి ఉంటుందని అన్నింటికీ సిద్ధంగా ఉండాలని కార్మికుల కు చెప్పినట్లు ప్రచారం జరుగుతుందని అన్నారు.కార్మికులకు అన్యాయం జరుగుతుంటే సిఐటియుగా చూస్తూ ఊరుకోబోమని, ఈ విషయంలో బేవరేజెస్ హమాలీ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు జిల్లా వ్యాప్త ఉద్యమా లకు సిద్ధమై పోరాడుతామని,అదే విధంగా ఇప్పటికే అప్లై చేసి మోసపోయిన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు కూడా అండగా నిలబడతామని అవసరమైతే అన్ని రాజకీయపార్టీలను, ప్రజాసంఘాలను, మేధావులను సమీకరించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జిల్లాలోని రైల్వేశాఖ కు సంబంధించిన పలు అంశాల పై దక్షిణ మధ్య రైల్వే జీ.ఎం అరుణ్ కుమార్ జైన్ తో చర్చించిన ఎం.పి నాగరాజు

### .రైల్వే సమస్యల పై జీ.ఎం కి వినతిపత్రం అందజేసిన ఎం.పి

**కర్నూలు పల్లె వెలుగు** ....కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామం వద్ద నిర్మిస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పరిశీలనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను ఎం.పి బస్తిపాటి నగరాజు కలిశారు.. ఈ సందర్భంగా జిల్లాలోని రైల్వే శాఖకు సంబంధించిన పలు అంశాల పై జీ.ఎం తో చర్చించిన ఆయన సమస్యల పై వినతిపత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు అధిక ప్రాధాన్యత కలిపించాలని, అలాగే మహబూబ్ నగర్ నుంచి డోన్ వరకు నిర్మిస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు కర్నూలు నుంచి వైజాగ్ కు ప్రత్యేక రైలును ఏర్పాటు చేయలాని జీ.ఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరానని.. దీని పై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు...

## నగరపాలక మేనేజర్‌కు అదనపు బాధ్యతలు



**కర్నూలు పల్లె వెలుగు** నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడికి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు అదనపు బాధ్యతలు కేటాయించారు. ప్రజా సంబంధాల అధికారి కే.ఎల్.యన్. రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం పొదిలి కమిషనర్‌గా బదిలీ అయిన నేపథ్యంలో, ఆయన నిర్వర్తించిన బాధ్యతలను కమిషనర్ మేనేజర్ చిన్నరాముడికే అప్పగిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు.

# పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ కర్నూలు లో మౌన దీక్ష

## చింత సురేష్ బాబు నేతృత్వంలో జనసేన నివాళి

**కర్నూలు పల్లె వెలుగు** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ దుశ్చర్యలో అమరులైన అమాయక పర్యాటకులకు సంతాపం తెలిపేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం, జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం స్థానిక గౌరీ గోపాల్ హాస్పిటల్ సమీపాన ధర్నా చౌక్ నందు నల్ల బ్యాడ్జిల్యాలతో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ మృతుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తు, ఉగ్రవాదంపై నిరసనగా మౌనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. దేశంలో అశాంతిని సృష్టించాలనే ఉద్దేశంతో అమాయక పర్యాటకులపై జరిపిన ఈ దాడి మానవత్వంపై జరిగిన దాడిగా భావించాలని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దేశాన్ని తలవంచించే శక్తుల్ని సహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన నాయకులు పవన్ కుమార్, సంధ్యా విక్రమ్ కుమార్, కటిక మహమ్మద్ షబ్బీర్, యాసపోగు బజారి, బి సుధాకర్, నవీన్ రెడ్డి, బోయ గోవిందు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ అవార్డు అందుకున్న అంత జిల్లా కలెక్టర్




**అనంతపురం ఏప్రిల్ 24 పల్లె వెలుగు ప్రతినిధి** స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలు లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అవార్డు ను అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో ఈ సీన్ పవన్ కళ్యాణ్ అవార్డును అందజేశారు. గత ప్రభుత్వం పంచాయితీ నిధులను నిర్వీర్యం చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శించారు. కానీ ఇష్టంతో పంచాయతీరాజ్ శాఖ ను తీసుకున్నానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ను అభినందించారు.

పల్లె వెలుగు

శుక్రవారం 25-04-2025

# గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీరాజ్ వ్యవస్థ





## పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువగా ప్రభుత్వం

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు**...గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థకు, 1947 స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉన్న పరిస్థితికి చాలా వ్యత్యాసం ఉందన్నారు.. 73 వ సవరణ కు ముందు స్థిరమైన లేదా ప్రామాణిక యంత్రాంగం ఉండేది కాదన్నారు..స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు లేవని, ఉండేవి కాదని, మహిళలకు ప్రాతినిధ్యమే ఉండేది కాదని తెలిపారు.. మహిళలు అయితే గుర్తించే వారే కాదన్నారు....ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని, సింఘ్వీ, బల్వంత్ రాయ్ మెహతా తదితర కమిటీలు, దేశంలో ఉన్నఅత్యున్నత మేధావులు, సంస్థలు అధ్యయనం చేసిన తర్వాత 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 11 వ షెడ్యూల్లో 243 ఆర్టికల్ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ను రూపొందిస్తూ చట్టం చేశారన్నారు. ఆ చట్టాన్ని రాజ్యసభ, లోక్ సభ తో పాటు అన్ని అసెంబ్లీల్లో కూడా ఆమోదం చేసిన తర్వాత ఏప్రిల్ 24, 1993 సంవత్సరం నుండి అమలు లోకి రావడం జరిగిందన్నారు.. అందుకే ఈరోజును జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. 73 వ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ లో పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం అయిందని కలెక్టర్ తెలిపారు.. పంచాయితీలకు చట్టపరమైన గుర్తింపు ఇవ్వడం, ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించడం వంటి సంస్కరణలు వచ్చాయన్నారు.. ఫైనాన్స్ కమిషన్ పరిధిలోకి రావడం, స్టేట్ ఎలెక్షన్ కమిషన్ ద్వారా సక్రమంగా ఎన్నికలు జరపడం, లోకల్ బాడీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం రిజర్వేషన్, మహిళకు 33 శాతం రిజర్వేషన్ లు కల్పించడం జరిగిందన్నారు.. స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని, ఎంపిడిఓ లు, డి ఎల్ డి వో లు తదితర వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధితో పాటు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా తీసుకువెళ్లడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేశామని, వేజ్ కాంపొనెంట్, మెటీరియల్ కాంపొనెంట్ లో వంద శాతం లక్ష్యాలను సాధించామని, అదే విధంగా జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణంలో భాగంగా రూ. 80 కోట్లతో 119 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణాన్ని 3 నెలల్లో పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఇది ఒక ప్రత్యేకమైన విజయమని, ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.. నేషనల్ ఈ గవర్నెన్స్ అవార్డ్ ల కోసం దేశమంతటా కలిపి లక్షా 40 వేల దరఖాస్తులు రాగా, ఇందులో 6 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారని, ఆ 6 గ్రామ పంచాయతీలలో మద్దికెర మండలం పెరవలి గ్రామం ఎంపిక నేషనల్ ఈ గవర్నెన్స్ అవార్డ్ కి ఎంపిక కావడం అభినందనీయమన్నారు.. అలాగే ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో మద్దికెర, హొళగుంద, చిప్పగిరి మండలాలు ఎంపిక అయ్యాయని, ఇందులో మద్దికెర మండలం సౌత్ ఇండియా రీజియన్ లో మొదటి స్థానంలో ఉండగా, కేంద్రప్రభుత్వం రూ. 1.50 కోట్లను మంజూరు చేసిందన్నారు..చిప్పగిరి మండలం కూడా 6 వ స్థానంలో ఉందన్నారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయనడానికి ఇది ఒక ఉదాహరణ అని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేసేలా వ్యవస్థ పట్ల, ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజల్లో సమగ్రమైన అవగాహన తీసుకురావాలని, అధికారులకు వ్యవస్థ పైన పూర్తి పట్టు ఉండాలని కలెక్టర్ సూచించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా మరింతగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, గూడూరు ఎంపిడిఓ శివ నాగ ప్రసాద్ పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి మాట్లాడారు.. అనంతరం ఉత్తమ పనితీరు కనపర్చిన పంచాయతీ రాజ్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఇతర సిబ్బందికి కలెక్టర్ మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు... కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆక్మికంగా తనిఖీ



**కర్నూలు పల్లె వెలుగు** .ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కె. పి. తాండ గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు అక్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడ అనాఫీలస్ దోమకాటు ద్వారా వ్యాపిస్తుంది,ఇది మంచి నీటిలో పెరిగి మలేరియా వ్యాధిని వ్యాపింపజేస్తుంది. ఇందులో రెండు రకాలుంటాయి, మొదటిది వైవాక్స్ మలేరియా,రెండోది పాల్సిఫారమ్ ఇది అత్యంత ప్రమాదకరం,దీని బారిన పడినవారు చలిజ్వరము,తలనొప్పి,ఒళ్ళునొప్పులు,తీవ్రంగా వణకడము, కండరాల బలహీనత, ఛాతిలో నొప్పిగా ఉండడము,దగ్గు,చెమటలు పట్టడము,వాంతులు విరేచనాలు,నీరసంగా ఉండడము,ఆయాసం లాంటివి రావడము లాంటి లక్షణాలతో బాధపడుతారని,గర్భినీల్లో,చిన్న పిల్లలు ఈ వ్యాధి తీవ్రతకు ఎక్కువగా గురవుతారు అని తెలిపారు.ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసువాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని,దోమతెరలువాడుకొనుటద్వారా మలేరియా,డేంగి,చికున్ గున్యా, మెదడువాపు,బోదకాలు, జీకా వైరస్ తదితర వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. కృష్ణ బాయ్,ఆరోగ్య విద్యాభోదకురాలు గౌరీ, ఆరోగ్య కార్యకర్త ప్రశాంతి, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు అనంతపురం జిల్లా ఏప్రిల్ 24 పల్లె వెలుగు ప్రతినిధి** రాప్తాడు నియోజకవర్గం బనగానపల్లి మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. 46 క్రికెట్ టీం లతో 20 రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే పరిటాల రవి సునీత లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ గా మాట్లాడుతూ, క్రీడలు మన మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలియజేశారు.

## తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

### ప్రభుత్వ కార్యాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



**లక్కిరెడ్డిపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 24** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం లక్కిరెడ్డిపల్లె తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణ కోసం చర్యలు



### -ఆక్రమణల తొలగింపు కోసం కార్యాచరణ

### - మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి . ఏప్రిల్ 24 . పల్లె వెలుగు ):**రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం పటిష్టమైన కార్యాచరణ చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశ భవనంలో వక్ఫ్ బోర్డు కార్యకలాపాలను మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి. శ్రీధర్ తో కలిసి మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్షించారు.వక్ఫ్ చట్టానికి కొత్త సవరణల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, వక్ఫ్ ఆస్తుల రక్షణ, అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల లీజు ప్రక్రియ, అద్దెల పెంపు, తెలంగాణ ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు తదితర అంశాలపై అధికారులు, సిబ్బందితో మంత్రి ఫరూక్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీల సంక్షేమానికి ఇచ్చిన అత్యధిక ప్రాధాన్యత ను వివరించారు. రాష్ట్రంలో వేలాది మసీదులు, ఈద్గాలు, ఖబరస్తాన్ల అభివృద్ధికి ఇచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ వినియోగం తో గ్రామస్థాయి నుంచి నగర స్థాయి వరకు జరిగిన సంక్షేమం, నిధుల ఖర్చు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటినుండి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ప్రతినెలా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణ సమావేశాలు జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ప్రతి నెలా జరిగేలా, వక్ఫ్ ఆస్తుల ఆక్రమణల తొలగింపు అంశాన్ని రెవిన్యూ కాన్ఫరెన్సుల్లో చేర్చి ప్రతినెల కలెక్టర్లు సమీక్షించి చర్యలు తీసుకొనేలా చూడాల్సిందిగా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ ను మంత్రి ఫరూక్ ఆదేశించారు. ఈ సమావేశంలో వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, కార్యాలయ సిబ్బంది, వక్ఫ్ సర్వే జాయింట్ కమిషనర్,అన్ని జిల్లాల వక్ఫ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.

**ఇంపాక్ట్ బృందంతో మంత్రి భేటీ** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు అనుసంధానంగా నిధులను సమర్థవంతంగా రాబట్టుకునేందుకు కృషి చేస్తామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో ఇంటర్ మినిస్టీరియల్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్( ఇంపాక్ట్)



బృందంతో తో మంత్రి ఫరూక్ భేటీ అయ్యారు.ఇంపాక్ట్ ఫౌండర్ నాగ శ్రవణ్, సీనియర్ అసోసియేట్ సభ్యులు శ్రేయన్ శెట్టి, దివినితి కొఠారి, డి.యతీన్ లతో కేంద్ర నిధులు రాబట్టుకోవడంపై మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి. శ్రీధర్, న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి లతో కలిసి మంత్రి చర్చించారు. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం( పీఎంజేవికే), ప్రధానమంత్రి విరాసత్ కా సంవర్ధన్( పీఎం వికాస్ ), స్కాలర్ షిప్ లు, జాతీయ మైనార్టీల అభివృద్ధి మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్ఎండిఎఫ్ సి ), ఏఎల్ టి, న్యాయశాఖకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన పథకాలు, కేంద్రం నుంచి నిధులు రాబట్టే విషయాలపై ఇంపాక్ట్ బృందంతో చర్చించారు. మైనారిటీ, న్యాయశాఖ కు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా ఆయా శాఖల కార్యదర్శులు శ్రీధర్, ప్రతిభా దేవి లను మంత్రి ఫరూక్ ఆదేశించారు. ఇంపాక్ట్ ఏపీ సభ్యులను కేంద్ర నిధుల కేటాయింపుకు సహకరించాలని మంత్రి ఫరూక్ కోరారు.

## అన్ని రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి.

## నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 24 పల్లె వెలుగు** తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించాలని, వాటి వివరాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. బి.ఎల్. ఓ.లు ఇంటింటి సర్వే చేసి నివాసాలు మారిన వివరాలు సేకరించి ఫారం-8 అప్లై చేశామని, ఇంకా ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు. అందరూ కలసికట్టుగా పనిచేసి పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి

### స్కూల్ పేరుతో ముద్రించిన పుస్తకాలను వేల రూపాయలు అమ్ముతున్న ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫ్లెక్సీలు

### పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ మాట్లాడుతూ.జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటనలు చేసిన ఆ ప్రకటనను ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్లు చేస్తూ నగరంలో వివిధ సంస్థలకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు.



నారాయణ చైతన్య ఎడిఫై మోంటెస్సోరి, ఢిల్లీ పబ్లిక్, శ్రీలక్ష్మి, రవీంద్ర స్కూల్స్ కార్పొరేట్ మరియు ఇంటర్నేషనల్ విద్యా సంస్థలు ఇప్పటికే అడ్మిషన్లు పూర్తి చేశారన్నారు.ఈ నెలలో చేసుకుంటే ఒక ఫీజు జూన్ మాసంలో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పూర్తి అయినాయని బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారు తప్ప ఎక్కడ కూడా ప్రత్యక్షంగా సందర్శించింది లేదన్నారు. డీఈఓ ఆర్ ఐ ఓ తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలను సందర్శించి ఏవైతే అడ్మిషన్లు చేస్తున్నారో వాటి పైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు నగర అధ్యక్షుడు దామోదర్, హుసైన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి దారుణం.

### డిప్యూటీ మేయర్లు ముద్ర, ఆర్.సి.




**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 24 పల్లె వెలుగు** జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణలు అన్నారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందినా వారికి నగరపాలక సంస్థ కార్యాలయం ముందు గురువారం కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయకులపై దాడులు చేయడం దారుణమని అన్నారు. వసుదైక కుటుంబంగా జీవిస్తున్న భారతీయులపై మతం పేరుతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సుమారు 28 మందిని కాల్చి చంపడం ఎంతో బాధను కలిగించింది అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తూ వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎస్.కి.బాబు, నరసింహ ఆచారి, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, మేనేజర్ హాసీమ్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

## హద్దులు చూపించాలని ఎమ్మార్వోఆఫీస్ వద్ద ధర్నా..

### వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ రూరల్ కమిటీ...

**బద్వేల్ ఏప్రిల్ 24 పల్లె వెలుగు :** బద్వేల్ మండలం సి కొత్తపల్లె రెవెన్యూ సర్వేనెంబర్ 55 లో 4 ఎకరాల 73 సెంట్లు అద్దులు చూపియ్యాలని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ బద్వేల్ మండలంలో సి కొత్తపల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 55 లో నాలుగు ఎకరాల 73 సెంట్లు గాను రెండు ఎకరాలు మాత్రమే కనపడుతుంది మిగతా భూమి ఎవరు ఆక్రమించుకున్నారు ఎవరు కబ్జా చేసినారు ఎట్లా పోయింది అద్దులు చూపించాలని అదేవిధంగా చర్లంపల్లి రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 17 79 బార్ ఒకటి లో గతం సోమశిల మునగ ప్రాంత వాసులకు 80 మందికి అదేవిధంగా బద్వేలు వీఆర్ఏలకు 32 మందికి అదేవిధంగా మరియు ఇతరులకు కొన్ని డిపారాలు గత ప్రభుత్వం 1994 సంవత్సరంలో డిపారాలు మంజూరు చేయటం జరిగింది. ఒక విఆర్ఓ నాయకత్వాన బద్వేలు మండలం చెన్నంపల్లి విఆర్ఓ గా పనిచేసి ట్రాన్స్ఫర్ అయిన ప్రతాపరెడ్డి పేరుతో అదే విధంగా నాగభూషణం రిటైర్డ్ అయినా అదే విధంగా బద్వేల్ లో పనిచేసే ట్రాన్స్ఫర్ అయి రిటైర్డ్ తాసిల్దారు గారు వీళ్ళ పేర్లతో సంతకాలు ఫోర్ జీరో గా చేసుకొని మనకు ప్రాంత వాసులు స్థలాలపై అదేవిధంగా గతంలో పనిచేసి హైకోర్టు ద్వారా ఇచ్చినటువంటి అనుబంధాలపై విఆర్ఓ గా పని చేసిన వ్యక్తి ప్రోత్సాహంతో అందరితోపాటు ఆయనకు ఉన్న అనుబంధాలు చేపించుకొని అమ్ముకొని కొన్ని అనుబంధాలు అమ్ముకోలేక రూపంలో పడి ఉన్నాయి ఆయనకు కూడా కొంతమంది అమ్ముకుంటూ రగిలిపోతున్న విఆర్ఓ ఒక విఆర్ఓ పని చేసిన సమయంలో పంచాయతీ చేసి ఆయన కూడా కొన్ని స్థలాలు అమ్ముకొని వెళ్లడం జరిగింది వీటన్నిటిపై విచారించి స్థానికంగా ఉన్నటువంటి వారికి పరిశీలించాలని కోరుతూ లేని పక్షములో హైకోర్టుకు వేయడానికి వారిని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అధ్యక్షులు సరస్వతి పుష్ప మరియమ్మ మేరమ్మ బీబీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# రహదారి ప్రమాదాల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టండి

## -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 .పల్లె వెలుగు ):**రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ రామాంజనేయులు, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, నంద్యాల మున్సిపల్ కమీషనర్ నిరంజన్ రెడ్డి, ఎన్హెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ కోసం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత జిల్లా రహదారి భద్రతా సమావేశంలోనే నంద్యాల జిల్లా నేషనల్ హైవే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ ఇంకా పూర్తి చేయలేదని... వాటిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను జెసి ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్, మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ వెలుగుల ఏర్పాటు పనులు, నేషనల్ హైవే పరిధిలో అవసరమై గుర్తించిన ప్రదేశాల్లో బ్యారేకేడ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎన్హెచ్ 40 చాబోలు సమీపంలో ప్రమాదాల నివారణ కోసం బ్యారేకేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అలాగే శాంతిరాం ఆసుపత్రి దగ్గర కూడా బ్యారేకేడ్స్ తో పాటు ఇల్యూమినేషన్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రైతునగరం రోడ్డు వైపు ఉన్న పాట్ హెూల్స్ అన్నిటిని క్లియర్ చేసామని ఆర్ అండ్ బీ ఎస్ఈ జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అహెూబిలం బైపాస్ రోడ్డు నుండి నంద్యాలకు వచ్చే వాహదారులు ఆపోజిట్ దారిలో రావడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని వాటి నివారణ కోసం సి-కర్వ్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని, చిన్నకందుకూరు రోడ్డు దగ్గర కూడా సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ దారిలో వెళ్తున్నారని, అదే విధంగా చాగలమర్రి గ్రామం మద్దూరుమెట్ట దగ్గర కూడా వాహనదారులు సర్వీసు రోడ్డులో వెళ్లకుండా ఆపోజిట్ రావడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆళ్లగడ్డ డిఎస్పీ వివరించగా క్షేత్ర స్థాయి పరిశీలించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కుల్లూరు రాస్తా దగ్గర ఒక్కవైపు మాత్రమే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారని ఇంకొక వైపు కూడా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఆల్ఫా కాలేజ్ దగ్గర ఆర్టీసీ బస్సులు సూచించిన ప్రదేశంలో నిలబడేలా చూడాలని ఆళ్లగడ్డ డిఎస్పీ జాయింట్ కలెక్టర్ ను కోరారు. జిల్లాలో మొత్తం 23 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని అందులో 11 పూర్తి కాగా, ఇంకా 12 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డోన్ మండలం ఉంగరాలగుండ్ల దారిలో రైలింగ్ పెండింగ్ ఉందని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్హెచ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చేలా ఐరాడ్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. డోన్ ఎన్హెచ్ 40 ప్రాంతంలో ప్రమాదాల నివారణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కోరారు. హిట్ అండ్ రన్ కేసుల వివరాలను ఎప్పటికపుడు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందేమార్ట్ పార్కింగ్ స్థలంలో ఇతర వస్తువులు ఉంచడం వల్ల పార్కింగ్ కు ఇబ్బంది అవుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, నూనెపల్లె జంక్షన్ నుండి అయ్యలూరు మిట్ట వరకు మెరుగైన విద్యుత్ సరఫరా లేవని వాటిని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నంద్యాల మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మీద మార్కింగ్స్ వేయాలని, కొన్ని ప్రాంతాల్లో డస్ట్ బిన్స్ రోడ్డు మీద పెడుతున్నారని వాటికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నగరంలోకి హెవీ లోడ్ వాహనలు ఏ సమయంలో రావాలి అనే బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా తర్నూరు, నాగలూటి ప్రాంతంలో అప్రోచ్ రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని పోలీసు వారు కోరారు.



# పహల్గామ్ ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్యగా ఖండించిన హిందూ,ముస్లిమ్స్ క్రిస్టియన్,ప్రజా సంఘాల నాయకులు



**పాములపాడు ఏప్రిల్ 24 పల్లె వెలుగు :-** మండల కేంద్రమైన పాములపాడులో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, కాంగ్రెస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు అమాయకులైన 28 మంది పర్యటకులను విచక్షణ రహితంగా కాల్చి చంపడం హేయమైనా, దుర్మార్గపు చర్య అని ఖండిస్తూ, చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌన పాటవం పాటించడంజరిగింది. ఈసందర్భం గా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ ఎస్ ఆర్.గోపాల్, జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, బీసీ సంఘం మండల నాయకులు జి.సాయి కృష్ణ,జాల రామ్మోహన్, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వేణుగోపాల్, వైయస్సార్సీపి మండల నాయకుడు శెట్టి.శివలింగం, ముస్లిం మైనార్టీ నాయకుడు రుద్రవరం హుస్సేన్ భాష, ఇండియన్ అంబేద్కర్ మిషన్ మండల కార్యదర్శి కే. బాలస్వామి, పాస్టర్ రామదాసు, తదితర ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ నిన్నటి రోజు జమ్మూ %d% కాశ్మీర్ లోని పెహల్గం ప్రాంతములో అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య అని, ఇది మానవత్వానికి మచ్చతునక అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల హింసత్మక చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇస్లామ్ మతములో ఉగ్ర వాదానికి చోటు లేదని, కొందరి ఉన్మాదుల చర్యలవల్ల ఇస్లామ్ మతానికి చెడ్డ పేరు వస్తుంది. కానీ ఇస్లామ్ మతం ఎక్కడ కూడా ఇలాంటి చర్యలను ప్రోత్సహించదని తెలుపుతూ ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో, ఫేక్ యూట్యూబ్ ఛానల్స్ లో, కొన్ని యాప్లలో మతాలను రెచ్చగొట్టే విధంగా ఫేక్ పోస్టులు పెట్టారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. వీళ్ళందరూ కులాలను మతాలను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించే విధంగా ఏ సంఘటన జరిగినా కూడా అమాయకులైన ముస్లింల మీద, క్రిస్టియన్ల మీద, పేదల మీద కారకులుగా చూపడం అనేది చాలా బాధాకరమన్నారు. కానీ నిన్న జరిగిన సంఘటనలో మతోన్మాదులకు, ఫేక్ పోస్టులు పెట్టే వారికి చెంపపెట్టుగా ఆ సంఘటన బాధితులు, అక్కడి జమ్మూ కాశ్మీర్ హిందూ ముస్లింలు, అదేవిధంగా దేశవ్యాప్తంగా చాలామంది నిజాలు మాట్లాడి మతసామరస్యానికి పాటుపడడం చాలా సంతోషించే తగిన విషయం అన్నారు. ఈ చనిపోయిన వారిలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు అందరూ ఉన్నారన్నారు. ఎవరైనా సరే వాస్తవాలు తెలుసుకోవాలని, ఫేక్ పోస్టులను పోస్టులు చేయవద్దని, మనమందరము భారతీయులమని గుర్తించుకోవాలన్నారు. ఈ దుర్ఘటనలో జమ్ము కాశ్మీర్ యువకుడు సయ్యద్.ఆదిల్ హుసేన్ షా పర్యటకులను రక్షించడానికి ఉగ్రవాదుల దగ్గర ఉన్న ఏకే - 47 రైఫిల్ ను గుంజుకొని కాపాడడానికి ప్రయత్నం చేసి, వారి తూటాలకు బలైన వీరుడుకి మనందరి సెల్యూట్ అని అన్నారు.ఉగ్రవాదం,మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉగ్రవాదులకు,ఉన్మాదులకు మతం ఉండదని మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని సృష్టించడమే వీరి లక్ష్యమని ఇటువంటి అరాచక శక్తులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం



**కొత్తపల్లి పల్లె వెలుగు :** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఎంపీడీఓ మేరి అధ్యక్షతన అధికారులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎంపీడీఓ రాజ్యాంగ నిర్మాణత డాక్టర్ బీఆర్ అబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి ఏటా ఏప్రిల్ 24 తేదిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలను స్వచ్ఛంగా ఉంచడం, మౌళికవసతుల కల్పన, గ్రామాలలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, తదితర అభివృద్ధి పనులు చేసి వాటిని అభివృద్ధిలో ముందుకు తీసుకు పోయేందుకు ప్రతి అధికారి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీఓ విమలమ్మ, హౌసింగ్ ఏఈ పాండురంగ నాయక్, ఐటీడీఏ ఏపీఓ రాజునాయక్, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# మెగా డీఎస్సీ ప్రకటనతో నిరుద్యోగులలో ఆనందం

## రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 24** రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన వెలువలనుతో చాలామంది నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు . గురువారం ఆయన లక్కిరెడ్డిపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలలో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మా ప్రభుత్వం అలా కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ వదిలామని వచ్చే జూన్ మాసంలో ప్రతి బడిలోనూ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడును నియమిస్తామని ఆయన అన్నారు అంతేకాకుండా నాణ్యమైనా యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు నోటి పుస్తకాలు అందిస్తామన్నారు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన అన్నారు ప్రతి నిరుపేదనికి పక్కాగృహం 4:25 లక్షల రూపాయలు అందిస్తున్నామన్నారు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మదన్, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి,పిడియస్ యు నాయకుడుఅంకన్న, ఆస్పత్రి కమిటీ మెంబర్ రాజు మండలం నాయకులు పకీరయ్య పాల్గొన్నారు

# ప్రతి నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్లు..




**ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్,24 పల్లె వెలుగు** జిల్లా అవసరాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గ పరిధిలో ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో నిర్మాణ పనులకు అనుకూలత, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇసుక స్టాక్ పాయింట్లు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు నాలుగు ఎకరాల స్థలాన్ని ఇసుక స్టాక్ పాయింట్ కోసం ఎంపిక చేయవల్సి ఉంటుందన్నారు. ఏలూరు జిల్లాకు తూర్పు గోదావరి జిల్లాలోని తాడిపూడి రీచ్ ను కేటాయించినందున అక్కడ నుండి నియోజకవర్గ ఇసుక స్టాక్ పాయింట్లకు వాహనాలను కేటాయించేందుకు ఏర్పాట్లు చేయాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. ఇసుక డిమాండ్, రుతుపవనాలు సమీపిస్తున్న కారణంగా ఇసుక కొరత నివారించేందుకు చేబ్రోలు స్టాక్ యార్డ్ ను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తూర్పుగోదావరి జిల్లాను చేబ్రోలు స్టాక్ యార్డ్ లో నిల్వచేయడానికి ఇసుక కొనుగోలు చేసేందుకు స్టాక్ పాయింట్ కు ఇసుక సరఫరా చేసేందుకు 20 నుండి 30 జీపిఎస్ అనుసంధానం కలిగిన వాహనాలను కేటాయించాలని, ఈ విషయంపై తక్షణమే సంబంధిత యజమానులతో సమావేశం నిర్వహించి ఎంపిక చేసిన జాబితాను గనులశాఖ డిడికి అందజేయాలన్నారు. రవాణా శాఖ అదికాలులు అమోదించిన వాహనాలను మాత్రమే స్టాక్ యార్డ్ ఇసుక రవాణాకు అనుమతించాలన్నారు. రానున్న మూడు నుంచి నాలుగు నెలల కాలంలో ఇసుక సరఫరాకు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో స్టాక్ యార్డ్ ఏర్పాటుకు యండిఎల్ లైసెన్సుల జారీకోసం వివిధ ఏజెన్సీలను నుండి ధరఖాస్తులు కోరేందుకు టెండర్ నోటిఫికేషన్ జారీచేయనున్నట్లు తెలిపారు. ఇసుకడిపోలో మెట్రిక్ టన్నుకు అమ్మకం ధరకోసం రేట్లు నిర్ధేశించబడతాయన్నారు. టెండర్ ధరఖాస్తులు డిడి మైన్స్ కార్యాలయంలో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. స్టాక్ పాయింట్లలో సిసి కెమేరాలు ఏర్పాటుతోపాటు ఇతర నియమనిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు తావులేదని కలెక్టర్ స్పష్టం చేస్తూ రాత్రిపూట ఇసుక రవాణా కార్యకలాపాలు నిర్వహించరాదని ఆదేశించారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు స్టాక్ పాయింట్ కు తహాశీల్దారు కస్టోడియన్ గా వ్యవహరిస్తారన్నారు. గూటాలలోని రెండు డీసిల్టింగ్ పాయింట్లను జంగారెడ్డిగూడెం ఆర్డిఓ, చేబ్రోలు స్టాక్ పాయింట్ ను ఏలూరు ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు. అదే విధంగా కైకలూరు, నూజివీడు నియోజకవర్గాలకు సంబంధించి స్టాక్ పాయింట్లకు ఇసుక సరఫరాకు సమీప కృష్ణాజిల్లా పరిధిలోని ఇసుక రీచ్ లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, గనుల శాఖ డిడి రవికుమార్, ఆర్టిఓ కృష్ణారావు, కాలుష్యనియంత్రణ మండలి అధి కారులతోపాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణరాజ్, జంగా రెడ్డిగూడెంఆర్డిఓఎంవిరమణ,డిపివో కె.అనురాధ,జంగారెడ్డిగూడెంఆర్టివోమదానీ, పాల్గొన్నారు

# ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి



**పాములపాడు ఏప్రిల్ 24 పల్లె వెలుగు:** మద్దూరు సచివాలయం ప్రక్కనున్న ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ సందర్శిస్తూ నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో దాదాపుగా మూడు సంవత్సరాల నుండి ఎస్సీ కాలనీలో వీధిలైట్లు రోడ్లు త్రాగునీటి సమస్య తీర్చాలని ఎండిఓ ఆఫీస్ ముందర ఎన్నిసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఇంతవరకు ఎస్సీ కాలనీని అధికారులు గాని గ్రామ సర్పంచ్ గాని సందర్శించిన దాఖలాలు లేవని గ్రామంలో అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తున్న సర్పంచ్ గారు పంచాయతీ సెక్రెటరీ గారు సచివాలయం ప్రక్కనున్న ఎస్సీ కాలనీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తూ వివక్షతకుగురి చేస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తున్న సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఎస్సీ కాలనీలో రోడ్లు ఎస్టిమేషన్ వేసి సిమెంట్ రోడ్లు మంజూరయ్యేలా చేయాలని అలాగే వీధి వీధికి కులాయి కనెక్షన్లు ఇవ్వాలని వీధిలైట్లు తొందరగా వేయాలని డిమాండ్ చేస్తున్నాం. తొందరగా ఈ విషయాలపై పురోగతి లేకుంటే పంచాయతీ సెక్రటరీ పై అలాగే గ్రామ సర్పంచ్ పై కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని ఎస్సీలను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై మరియు సర్పంచ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా వర్తిస్తాయని ఆయన హెచ్చరించారు

# ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు మంచి పోషక ఆహారం మంచి ఆరోగ్యం లభిస్తుంది:- ఏవో



**పాములపాడు ఏప్రిల్ 24 పల్లె వెలుగు :-**పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో శాంతి నిలయం నందు గ్రామ ఉప సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి-ఫణీశ్వర్ రెడ్డి పాల్గొని, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మితిమీరిన రసాయనాల వినియోగంతో నేల నిర్జీవంగా మారుతోంది. దీంతో వ్యయం పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. సాగు గిట్టుబాటు అవ్వక రైతులు నష్ట పోతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేలకు పునరుజ్జీవం కల్పించి సహజ శక్తిని పెంపొందించేందుకు, తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటల సాగును ప్రోత్సహిస్తుదన్నారు. ఇందులో భాగంగా నవ ధాన్యాలను పంపిణీ చేసి ప్రకృతి సాగు విస్తీర్ణం పెంపునకు రైతు సాధికార సంస్థ, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో కార్యాచరణ చేయాలి అని వివరించారు.

**పోషకాలు.. సూక్ష్మజీవులు గురించి** భూసారం పెంచేలా ఖరీఫ్ సీజన్లో నవ ధాన్యాల విత్తనాలు వేయించాలనేది లక్ష్యం అన్నారు. రుతుపవనాలు ప్రవేశించక ముందే పొడి వాతావరణంలో వీటిని విత్తాలన్నారు. అవి పెరిగి పచ్చిరొట్ట ఎరువుల రూపంలో పొలాన్ని సారవంతం చేస్తాయన్నారు. నేలలో సూక్ష్మ జీవుల వృద్ధితో పాటు పోషకాలు తగిన మోతాదులో పెరగడానికి దోహదపడతాయన్నారు. గ్రామాల్లోనీ రైతులు అందరు ప్రకృతి వ్యవసాయ చేయాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు , మంచి గిట్టు బాటు దొరుకుతువుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మల్లికార్జున, వివిఎ సాజిత్, అంగన్వాడీ కార్యకర్త రాధిక, వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చక్రవర్తి నాయక్, పుష్పలత, గ్రామ పెద్దలు హాజరు కావడం జరిగింది.

# ఎల్ ఎల్ పి వారి ఎరువులను పేస్ట్ సైడ్స్ వాడండి రైతులకు లాభం,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 24** పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఆదోని మండలంలోని దొడ్డన గేరి, కొత్తూరు ,గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %రూావీ% లింగన్న, %యాా% దస్తగిరి, %ఖీూా% చంద్ర %ఖ% కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# కస్తూరిబాలో మెరిసిన ఆణిముత్యాలు

## ప్రిన్సిపల్ నసీం మునిషా అభినందనలు..



**వల్లూరు పల్లె వెలుగు ఏప్రిల్ 24** మండల పరిధిలోని వల్లూరు లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ నసీం మునిషా అభినందించారు, వారిలో ఎస్. మునివీణ (553), కె. మణిశ్విని(542), జె. జాహ్నవి (536) మార్కులు సాధించడం జరిగిందన్నారు, ఇదే ఉత్తీర్ణత పై తరగతుల్లో కష్టపడి బాగా చదివి రాణించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు, ఆహ్లాదకరమైన వాతావరణంలో మంచి విద్య క్రమశిక్షణతో పాటు వసతి భోజన సదుపాయాలు అందించి కార్పొరేట్ స్థాయికి దీటుగా బోధనను అందిస్తున్నామన్నారు, అత్యధికమార్కులు సాధించిన విద్యార్థినిలను ఉపాధ్యాయుని బృందం ప్రశంసించారు

# గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

### శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు

ఆకివీడు: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 24, పల్లె వెలుగు పౌష్టికాహారం, ప్రశాంతతో మంచి ఆరోగ్యమైన బిడ్డ జన్మానికి తోడ్పడుతాయని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు అన్నారు. గురువారం ఆకివీడు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మహిళా అభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడా పౌష్టికాహార పక్షోత్సవాల్లో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ నటులు రావు రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘు రామకృష్ణంరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, తల్లి ద్వారా బిడ్డకు అందుతుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. గర్భిణీలు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించేకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నాయన్నారు. గర్భిణీ సమయంలో మంచి విశ్రాంతితో పాటు, శ్రావ్యమైన సంగీతాన్ని వినడం, దైవచింతనను కలిగి ఉండటం మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలు జన్మించడానికి దోహదపడుతుందన్నారు. ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రిని లక్షలాది రూపాయలను ఖర్చుచేసి అభివృద్ధి చేయడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రసూతి వైద్యులు లేకపోవడం చాలా ఇబ్బందికరమైన విషయం అన్నారు. ఈ విషయమై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో డాక్టర్ నియామకానికి మాట్లాడటం జరిగిందని, ఒక వారం లోపుగా ప్రసూతి వైద్యరాలు ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మహిళలకు ఇబ్బంది ఉన్న తనకు తెలియజేయాలని ఈ సందర్భంగా కోరారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని, ఆరోగ్యవంతమైన బిడ్డల జన్మం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేయడంలో తోడ్పాటు అందిస్తున్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అభినందనీయులన్నారు. తల్లి, పిల్లలు ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయన్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లలు మెదడు బాగా అభివృద్ధి చెంది తెలివైన పిల్లలు జన్మిస్తారన్నారు. చివరిగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐదు మంది చిన్నారులకు అన్న ప్రాసన, 20 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ



శాఖ అధికారి బి.సుజాత రాణి, ప్రముఖ సినీ నటులు రావు రమేష్, సిడిపిఓ మీ వాణి విజయరత్నం, మోటుపల్లి ప్రసాద్, కూటమి నాయకులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాలింతలు, చంటి పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నరు

# ఫెయిల్ అయ్యామని కుంగిపోవద్దు..

**సప్లిమెంటరిలో సత్తాచూపండి..**

**విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హితవు..**



ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్,24 పల్లె వెలుగు ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు ఎంతమాత్రం అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి ఉద్బోధించారు. పబ్లిక్ పరీక్షల్లో చిన్నచిన్న పొరబాట్ల వల్ల మార్కులు తగ్గి ఫెయిల్ అయి వుండొచ్చన్నారు. అంతేగానీ ఫెయిల్ అయిన విద్యార్థులు తెలివితేటలు లేనివారు మాత్రం కాదని స్పష్టం చేశారు. ఈ సమయంలో నిరాశచెందకుండా సాధనచేసి ఉత్తీర్ణులు కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మెరుగైన విద్యాభోదనను అందించేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఎటువంటి ప్రతికూల ఆలోచనలతో ప్రాణాలమీదకు తెచ్చుకోకుండా, నిరాశ, అంధోళన వత్తిడిచెందకుండా నిర్విరామంగా కృషిచేస్తే విజయం తథ్యమని చెప్పారు. మే 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే సప్లిమెంటరీ పరీక్షలకు ఆత్మ విశ్వాసంతో హాజరై ఉత్తీర్ణత సాధించవచ్చన్నారు. జిల్లాలో పదోతరగతి పరీక్షలకు 22,365 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 17,274 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇయితే మరో 5,091 మంది ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు గురికాకుండా ఉండేందుకు ప్రధానోపాధ్యాయులు వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. ఈ మేరకు ఆయా విద్యార్థులకు కూడా పునశ్చరణ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా ఫెయిల్ అయిన విద్యార్థులను ఉత్తీర్ణులు అయ్యే విధంగా ఎంఇవోలు, హెచ్ఎంలు కార్యాచరణ తయారుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఒకటి, రెండు సబ్జెక్టులలో పాస్ కాని విద్యార్థులపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెదేపా నాయకుడు 4వ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు తెలిపారు.



పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్ కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని 4వ ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు అన్నారు. ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించి 28 మందిని ఊచకోత కోయడం దారుణమని అన్నారు. కశ్మీర్ లో విహారయాత్రలకు వెళ్లిన వ్యక్తులపై విచక్షణారహితంగా దాడి చేశారని, అమాయకులను చంప డం దారుణమని అన్నారు. ఈ దాడుల్లో ఇద్దరు తెలుగు వారు మృతి చెందడం బాధాకరమని. మృతుల కుటుం బీకుల్లో మనోధైర్యం వీడరాదన్నారు. మానవత్వం ఉన్న ఎవరూ ఇలాంటి దాడులు చేయరన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలిస్తుందని, ఇలాంటి దాడులు చేసిన ఉగ్రవాదులకు భారత ప్రభుత్వం గుణపాఠం చెబుతుందని తెదేపా నాయకుడు ఎంపీటీసీ ఇంచార్జి జెట్టి నాగరాజు అన్నారు.

## విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ పై అవగాహన సదస్సు



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . పల్లె వెలుగు ): నంద్యాల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలోని జూనియర్ కళాశాల లో చదివే వసతి గృహంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.జిల్లా బిసి సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిని చింతామణి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఏవో డాక్టర్ భరత్ కుమార్ విచ్చేసి బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో విపత్కర పరిస్థితులలో చేయవలసిన ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమన్నీ రెడ్ క్రాస్ జిల్లా డిఎఫ్ఓ అబ్దుస్ సమీ పర్యవేక్షించారు.




## న్యాయం చేయాలంటూ ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం

### నెలపాటు సమాచార సేకరణ కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగాను గన్నోజు సురేష్



పల్లె వెలుగు ఏప్రిల్,25(కల్వకుర్తి కాన్స్టెన్సీ) కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో అక్రమంగా ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ జరిగిందని దానిపై చర్య తీసుకోవాలని బాధితుడు గన్నోజు సురేష్ జిల్లా జెయింట్ కలెక్టర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు,2024 -2025 సంవత్సరానికి గాను కాంట్రాక్టు పద్ధతిలో స్కూల్ అసి స్టెంట్ ఇంగ్లీషు సోషల్ సబ్జెక్టులు బోధించేందుకు సిబ్బంది కోసం 2024 సెప్టెంబర్ లో నోటిఫికేషన్ విడుదల అయిందని తెలిపారు,కానీ ఆ పోస్టుల నియామకం నిబంధనల ప్రకారం జరగలేదని తెలిపారు,టిఎల్ఎం ఉన్నవారికి ఒక మార్కు, లేనివారికి అధిక మార్కులు వేసి,వారికి అనుకూలంగా ఉన్న అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారని పేర్కొన్నారు, ఈ విషయం లో తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు దీనికి జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి రిక్రూట్మెంట్ జరిగే విధానంపై వివరాలు సేకరిస్తామని హామీ ఇచ్చారు

### వేసవిలో వడదెబ్బ నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



వేసవి వచ్చేసింది, వేసవి సెలవులు సరదాగా గడిపే సమయం అయినప్పటికీ, ముఖ్యంగా పిల్లలకు వడదెబ్బ ప్రమాదం కూడా ఉంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ, దేశంలో 3 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు – మరియు అప్పుడప్పుడు చిన్న పిల్లలు కూడా – నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు, వేసవి నెలల్లో చిన్న పిల్లలను సురక్షితంగా మరియు చల్లగా ఉంచడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం పిల్లల్లో వడదెబ్బను నివారించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి వారిని బాగా హైడ్రేట్ గా ఉంచడం. మీ పిల్లలు దాహం వేయకపోయినా, రోజంతా పుష్కలంగా నీరు త్రాగమని ప్రోత్సహించండి.

”ముఖ్యంగా గత నెల నుండి డీహైడ్రేషన్ ఉన్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. వారానికి 5 నుండి 6 మంది రోగులను మేము గమనిస్తున్నాము. పిల్లలు తరచుగా నీరు తీసుకోవడం నిర్లక్ష్యం చేస్తారు, ముఖ్యంగా వారు బయట ఆడుకునేటప్పుడు. పుష్కలంగా నీరు త్రాగడం మరియు ఆల్కహాలిక్ లేదా కూల్ డ్రింక్స ను నివారించడం వల్ల మీరు హైడ్రేట్ గా మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది రోజులో అత్యంత వేడిగా ఉండే సమయంలో, సాధారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య బహిరంగ కార్యకలాపాలను షెడ్యూల్ చేయకుండా ఉండండి మీ పిల్లలకు కాటన్ వంటి గాలి ఆడే బట్టలతో తయారు చేసిన తేలికైన, వదులుగా ఉండే దుస్తులను ధరించండి. లేత రంగు దుస్తులు సూర్య కిరణాలను ప్రతిబింబిస్తాయి మరియు వారిని చల్లగా ఉంచడంలో సహాయపడతాయి. వారి ముఖం మరియు కళ్ళను ఎండ నుండి రక్షించడానికి వెడల్పాటి అంచుగల టోపీ మరియు సన్ గ్లాసెస్ ధరించడం మర్చిపోవద్దు అత్యంత వేడిగా ఉండే సమయంలో ఇండోర్ ప్లే లేదా ఈత కొట్టడం వంటి నీటి ఆధారిత కార్యకలాపాలను ఎంచుకోండి.ఆట సమయంలో విరామం తీసుకొని క్రమం తప్పకుండా ద్రవాలు తాగమని వారిని ప్రోత్సహించండి పండ్లు రుచికరంగా ఉండటమే కాకుండా పిల్లలను హైడ్రేటెడ్ గా ఉంచడానికి కూడా గొప్పవి. మీ పిల్లలు పుచ్చకాయ, మరియు నారింజ వంటి నీటి సమృద్ధిగా ఉండే పండ్లను తినమని ప్రోత్సహించండి. అవి రిఫ్రెషింగ్ గా ఉండటమే కాకుండా, వేసవి అంతా మీ పిల్లలను ఆరోగ్యంగా ఉంచడానికి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను కూడా అందిస్తాయి.

## ఎమ్మెల్యే గారి సహకారంతో విద్యుత్ స్తంభాలు

### సింగిల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయడం జరిగింది మండల కేంద్రంలో ఏళ్ల తరబడి నుంచి ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలు తృప్తిపట్టి స్థితలావస్థకు చేరి పడిపోయే దశకు రావడంతో మండల కేంద్రంలోని వివిధ వార్డులో 40 విద్యుత్ స్తంభాలను కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీని ఇవ్వడం జరిగింది విద్యుత్ స్తంభాల మార్పిడి కోసం సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ చేసిన విజ్ఞాపన మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొత్త స్తంభాలు మంజూరు చేస్తానని హామీని ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు కొత్త స్తంభాలు మంజూరు చేయడంతో మండల కేంద్రంలో విద్యుత్ సిబ్బంది తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగింది..

### ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గేదె మృతి



కేసముద్రం, ఏప్రిల్ 24పల్లె వెలుగు : ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని కల్వల, కొత్తూరు శివారులో చోటు చేసుకుంది. కొత్తూరు శివారు ప్రాంతంలో ప్రమాదవశాత్తు లో టెన్షన్ విద్యుత్ లైను తెగిపడగా కొత్తూరు గ్రామానికి చెందిన శీలం వెంకన్నకు చెందిన గేదె మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై చనిపోయింది. విషయాన్ని విద్యుత్ సిబ్బందికి తెలియపరచగానే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. గేదె విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం.

### ఎస్ఐలు మురళీ ధర్ రాజ్, కరుణాకర్



కేసముద్రం, ఏప్రిల్ 24 పల్లె వెలుగు వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటుకు చేసిన దత్త భక్తులు, శ్రీదత్త హ్యూమన్ సర్వీస్ వాలంటీర్స్ ను కేసముద్రం ఎస్ఐలు అభినందించారు. అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ దివ్య ఆశీస్సులతో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కేసముద్రం(స్టేషన్ ) పట్టణంలో దత్త భక్తులు, శ్రీదత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం సబ్ ఇన్స్ పెక్టర్ లు మురళీధర్ రాజు, కరుణాకర్ లు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ దత్త భక్తుల మాదిరిగానే ప్రతి ఒక్కరూ సమాజంలో సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావాలని కోరారు. దత్త భక్తులు, శ్రీదత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు మాట్లాడుతూ ప్రతి దత్త భక్తుల ఇంటి ముందు నీటి కుండలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్త భక్తులు, శ్రీదత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభనాగిరెడ్డి 11వ వర్ధంతి



దొర్నిపాడు ఏప్రిల్ 24 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిం దిన్నే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గ్రామ ఉపసర్పంచ్ హరి ,అంజి, వాసు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు గురువారం భూమా శోభా నాగిరెడ్డి 11వ వర్ధంతి వేడుకలను ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులు దూరమైన పోవచ్చు కానీ వారి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మనతోనే ఉంటాయన్నారు అందుకు నిదర్శనం శోభనారెడ్డి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఆమె గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసింది అన్నారు శోభ నాగిరెడ్డి కార్యకర్తలను తన సొంత వారిగా చూసుకుంటూ వారికి అండదండగా నిలిచి గ్రామాభివృద్ధికి పాటుపడిందన్నారు ఆమె మన మధ్య ఉన్నా లేకపోయినా ఆమె జ్ఞాపకాలు మనతోనే ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు సురేష్ ,తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అబ్బీపురం గ్రామానికి చెందిన కంచి సుభాన్ కు డాక్టరేట్ ప్రధానం



మహానంది ఏప్రిల్ 24 (పల్లె వెలుగు ):- మహానంది మండలం అబ్బీపురం గ్రామానికి చెందిన కంచి సుభాన్ కు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది.ఈయన గణిత శాస్త్రం నందు గల ఫ్లూయిడ్ డైనమిక్స్ లో “వివిధ ప్రవాహ గతిశీలతలతో మాగ్నెటోహైడ్రో డైనమిక్ నాన్-న్యూటోనియన్ ద్రవ ప్రవాహం యొక్క ఉష్ణ మరియు ద్రవ్యరాశి బదిలీ లక్షణాలు”అనే అంశంపై అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో గణిత విభాగంలో పని చేస్తున్న అధ్యాపకులు డాక్టర్.గద్దల ప్రభాకర్ రావు మరియు శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ లో గణిత విభాగ అధిపతి ప్రొఫెసర్ జి.శోభలత పర్యవేక్షణలో పరిశోధన చేశారు.ఈయన రాసిన పరిశోధన పత్రాలు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితం అయ్యాయి.ప్రస్తుతం బేతంచర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు గణిత విభాగంలో సీనియర్ అధ్యాపకుడుగా ఈయన పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి. శైలేంద్ర కుమార్ మరియు సహ అధ్యాపకులు మరియు తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు,మహానంది దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు బండి హేమలత,స్నేహితులు,గ్రామ ప్రజలు కంచి సుభాన్ కు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగాజాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



దొర్నిపాడు ఏప్రిల్ 24 పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ఎంపీడీవో సావిత్రి ఆధ్వర్యంలో ఎంపీపీ గోపవరం అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ,ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కేవలం జాతీయ స్థాయి కె పరిమితమైన పంచాయతీరాజ్ దినోత్సవం కాలక్ర మేనదేశంలోని సుమారు రెండు లక్షల 40 వేల పైన పంచాయతీలలో ఒక పర్వదినంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారన్నారు 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992లో ఈ చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు అందుకే ఈ రోజున పంచాయతీరాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు మన రాష్ట్రంలో 2019 సంవత్సరంలో ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ లో పంచాయతీలు బలోపేతం కావడానికి దోహద పడుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# భూభారతి చట్టాన్ని రైతులు. సద్వినియోగం చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్. వల్లూరి క్రాంతి..**

**పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి. ఇతర జిల్లా అధికారులు..**

నారాయణఖేడ్ ఏప్రిల్/24/ పల్లె వెలుగు సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి. పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.. అధికారులు నాగల్ గిద్ద మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి... రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకొని భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు గురువారం నాగల్గిద్ద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తో కలిసి ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలు పరిష్కారం తోపాటు ధరణికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చింది అన్నారు అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనేక భూ అక్రమాలు జరిగాయి అన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ .ఎమ్మెల్యే స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డు లను పరిశీలించారు. దీంతోపాటు మండల కేంద్రంలో తాత్కాలిక మండల వనరుల కేంద్రం భవనాన్ని ప్రారంభోత్సవం చేశారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి నారాయణఖేడ్ ఆర్ డి ఓ.



అశోక్ చక్రవర్తి.డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్. ఇంచార్జ్ తాసిల్దార్ శివకృష్ణ ఎంపీడీవో మహేశ్వర రావు.ఎంఇఓ మన్మధ కిషోర్.వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు..

# వివాహ మహత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి.భగవాన్ రెడ్డి.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్ .**



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (పల్లె వెలుగు ములుగు నియోజకవర్గం, ములుగు జిల్లా, వెంకటాపూర్ (రామప్ప) మండలం. తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీమతి %ణతీ%,,దనసరి.అనసూయ(సీతక్క). ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ గారి సూచనలమేరకు,ఈరోజు వెంకటాపూర్(రామప్ప)మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో రత్నం.రవి గారి కుమారుడి వివాహవిందు మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-బైరెడ్డి.భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్ ,ఈ కార్యక్రమానికి వారితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి-వేముల.చంద్రాకర్ రెడ్డి,గ్రామకమిటీ అధ్యక్షులు-మామిండ్ల.రాజు, గట్టు.మహేందర్,చెరుకు. కుమారస్వామి,కత్తి.కుమారస్వామి,సతీష్,నవీన్,గుండేగాని.శ్రీను మరియు నాయకులు పాల్గొన్నారు

# ప్రైవేట్ హాస్పిటల్ పైన ప్రత్యేక దృష్టి పెట్టండి



**ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు కమిషన్ల కోసమే ప్రైవేటు హాస్పిటల్ కు బాగుంది అని గర్భవతులను డెలివర్ ల కోసం తోలుకొని వెళ్తున్నారు డెలివరి చేస్తే ఆశ వర్కర్లకు పర్సెంటేజ్ లు ఆ స్కానింగ్ టెస్టింగులు అని మాయమాటలు చెప్పి అమాయక ప్రజలను పైన దోచుకొని తింటున్నారు**



**ప్రైవేట్ హాస్పిటల్ పైన ప్రభుత్వాలు వీటి పైన చర్య తీసుకోవాలి,**

**డాక్టర్ సునీత నర్సింగ్ హోం పై చర్యలు తీసుకొండి డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ వో కు వినతి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 24 డబ్బే పరమావధిగా , నిండు నిర్లక్ష్యం తో తమ బిడ్డ ప్రాణాలు పోవడానికి కారణం అయిన డాక్టర్ సునీత , సునీత నర్సింగ్ హోం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ బిడ్డను పోగొట్టుకున్న బాధితురాలి భర్త బి ప్రకాశం జిల్లా డిప్యూటీ డిఎం హెచ్ వొ డాక్టర్ సత్యవతి కు ఫిర్యాదు చేశారు . వారు డి ఎం హెచ్ వో తో మాట్లాడుతూ గర్భవతి అయిన తన భార్య ఎం ఎన్ ప్రియాంక గత తొమ్మిది నెలలుగా సునీత నర్సింగ్ హోం డాక్టర్ సునీత దగ్గర వైద్య పరీక్షలు



చేయించుకుంటూ , వైద్యం చెయించుకొనేదని , అయితే గత నెల ఇరవై తొమ్మిదో తారీఖున గర్భవతి గా ఉన్న ఎంన్ ప్రియాంక ఆరోగ్య పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉండటంతో ఈ విషయంలో డాక్టర్ ని కలవాలని సిబ్బందిని సంప్రదించగా , సిబ్బంది డాక్టర్ కు ఫోన్ చేసి విషయం చెప్పగా డాక్టర్ రారు రేపు ఉదయం రావాలని చెప్పడంతో తిరిగి ఉదయం అనగా ఇరవై తారీఖున ఉదయం నర్సింగ్ హోం కు వెళ్లగా డాక్టర్ మధ్యాహ్నం వచ్చి అన్ని పరీక్షలు చేసి బేబి గర్భంలోనే చనిపోయింది అని చెప్పడం జరిగింది. తరువాత సునీత సిఫారుసుతోనే కర్నూలు అశ్విని హాస్పిటల్ కు పంపడం జరిగిందని , అక్కడ సిజేరియన్ ఆపరేషన్ చేసి చనిపోయిన బిడ్డను బయటకు తీయడం జరిగింది . కేవలం డాక్టర్ సునీత నిర్లక్ష్యం కారణంగా బేబీ చావుకు కారణమైన డాక్టర్ సునీత పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని బాధితురాలి భర్త మరియు ఎం ఆర్ పీ యస్ నాయకులు , కడిమెట్ల గిడ్డయ్య , ముగతి ప్రతాప్ కుమార్ , పూలచింత పెద్దయ్య లు కూడా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో తో మాట్లాడుతూ సంవత్సరాలుగా వైద్యురాలు గా ఉంటూ రోగులు , గర్భిణుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ సునీత మరియు నర్సింగ్ హోం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు చేశారు .

## పహల్ గామ్ ఉగ్రవాద దాడి పిరికి బంధ చర్య :శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు




ఆకివీడు: చీప్ బ్యూరో ఏప్రిల్ 24, పల్లె వెలుగు పహల్ గామ్ ఉగ్రవాదదాడి ఒక పిరికి బంధ చర్య అని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు. అన్నారు

గురువారం ఆకివీడులో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రముఖ సినీ నటుడు రావు రమేష్ పహల్ గామ్ ఉగ్రవాదదాడిని ఖండిస్తూ ఏర్పాటుచేసిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పహల్ గామ్ ఉగ్రవాదదాడి ఒక పిరికి బంధ చర్య అని, దేశభద్రతకై భారతీయులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. భారతదేశ సమగ్రతను ఏ ఒక్కరు దెబ్బతీయలేరని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉగ్రవాది దాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

# టీడీపీ సభ్యత్వం రక్షణ కవచం

**21వ వార్డులో సభ్యత్వం కార్డులు పంపిణీ**

**21 వ వార్డు టిడిపి పార్టీ అధ్యక్షులు మాచాని శివశంకర్**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 24 తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే మనిషికి రక్షణ కవచం లాంటిదని 21వ వార్డు టీడీపీ అధ్యక్షులు మాచాని శివశంకర్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 21వ వార్డులో దరఖాస్తు చేసుకున్న వారికి నూతన టిడిపి సభ్యత నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వంలో ఉన్న కుటుంబంలో దురదృష్టవ శాత్తు కుటుంబ పెద్దను కోల్పోతే రూ. 5 లక్షల భీమా వస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు కి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. అలాగే కార్యకర్త సంక్షేమానికి మంత్రి నారా లోకేష్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఇందుకు నిదర్శనం ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే సభ్యత్వం నమోదు కింద ఐదు లక్షల రూపాయల పరిహారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేతుల మీద అందించడం జరిగిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తూ, అలాగే కార్యకర్త సంక్షేమాన్ని కూడా కొనసాగిస్తూ పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21 వ వార్డు టిడిపి నాయకులు, వార్డు కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూజారి రామమూర్తి శర్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు... ఎమ్మెల్యే



జూపాడుబంగ్లా ఏప్రిల్24 పల్లె వెలుగు మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంకు చెందిన శ్రీ శంకర మల్లేశ్వర స్వామి ఆలయం ప్రధాన పూజారి వడ్డేమాను శ్రీ రామమూర్తి శర్మ బుధవారం అనారోగ్యంతో మధ్యాహ్నం3 గంటలకు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు గారు, పుల్లన్న యాదవ్, రెడ్డి సుబ్బయ్య, కాశీబోయిన చిన్న సుబ్బయ్య, సంపత్ కుమార్ యాదవ్, శంకర్, వేణుగోపాల్ యాదవ్, మురళి యాదవ్, పెద్దస్వామి, తదితరులు పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## పహల్గామ్ ఉగ్రవాదుల దాడులు లో ప్రాణాలు యాత్రికులకు సిపిఎం కొవ్వొత్తుల నివాళి

**-కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టి ఉగ్రదాడి కి పాల్పడిన కారకులను కఠినంగా శిక్షించాలి**




నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 .పల్లె వెలుగు :జమ్మూ కాశ్మీర్లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన బెట్టుకున్న తీవ్రవాదుల దుశ్చర్యను సిపిఎం పట్టణ కమిటీగా శ్రీనివాస సెంటర్లో కొవ్వొత్తులతో నివాళులు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించి ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు వి ఏసురత్నం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి వీరుతో పాటు ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు వెంకట్రావు రంగనాథ్ రామాంజనేయులు షఫీ తోపాటు మరో 40 మందికి పైగా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు బి ఏసురత్నం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగంలు మాట్లాడుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ దాడిలో అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని, వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు, ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకుని శిక్షించాలని, అక్కడ పోలీసులు, భద్రతా దళాలు కేంద్ర ప్రభుత్వ అధీనంలో వున్నాయి. ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడేవారు దేశానికి, ముఖ్యంగా కాశ్మీర్ ప్రజలకు శత్రువులని, పర్యాటకులతో రద్దీగా వుండే ప్రాంతాల్లో సరైన భద్రత లేకపోవడంతో సహా దాడికి సంబంధించిన పలు కోణాల్లో తక్షణమే సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఈ విషాద సమయంలో ఉగ్రవాద, ఛాందసవాద శక్తులకు వ్యతిరేకంగా దేశ ప్రజలకు సిపిఎం బాసటగా నిలబడుతుందని తెలిపారు. చనిపోయిన యాత్రికుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని ఇలాంటి ఘటనలో పునరావడం కాకుండా ప్రతిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ నంద్యాల నంది సంస్థల ఉద్యోగుల నిరసన ర్యాలీ






నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . పల్లె వెలుగు ):కాశ్మీర్ ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ గురువారం నంద్యాల పట్టణంలో నంది పైపుల సంస్థ ఎండీ సుజల ఆధ్వర్యంలో భారీ నిరసన శాంతియుత ర్యాలీ నిర్వహించారు.నంది సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. .మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్, కల్పనా సెంటర్ , గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు , ఉగ్రవాద దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## పహల్గాం ఉగ్రదాడి..
## ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'ఆక్రమణ్' విన్యాసాలు

దేశ రక్షణలో కీలకమైన భారత వైమానిక దళం, తన కార్యాచరణ సంసిద్ధతను పరీక్షించుకునేందుకు 'ఆక్రమణ్' విన్యాసాలను చేపట్టింది. రఫేల్‌తో పాటు వాయుసేన అమ్ములపొదిలోని ప్రధాన యుద్ధ విమాన శ్రేణులు ఈ కసరత్తులో పాల్గొంటున్నాయి. ఈ విన్యాసాల కోసం తూర్పు వైపున ఉన్న స్థావరాలతో సహా పలు వైమానిక కేంద్రాల నుంచి వాయుసేనకు చెందిన సాధన సంపత్తిని, యుద్ధ విమానాలను తరలించినట్లు రక్షణ రంగ వర్గాలు ఏఎన్ఐ వార్తా సంస్థకు వెల్లడించాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ యుద్ధ విమానాలు అత్యంత క్లిష్టమైన విన్యాసాలను ప్రదర్శిస్తున్నాయని సదరు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా భూతలంపై కచ్చితత్వంతో దాడులు చేయడం, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ డ్రిల్స్ వంటి సంక్లిష్టమైన కార్యకలాపాలను ఈ విన్యాసాల్లో భాగంగా సాధన చేస్తున్నట్లు వివరించాయి.మైదాన ప్రాంతాలు, పర్వత ప్రాంతాలు వంటి విభిన్న భౌగోళిక పరిస్థితులలో క్లిష్టమైన భూతల దాడి కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత వైమానిక దళం ప్రత్యేకంగా శిక్షణ పొందుతున్నట్లు రక్షణ వర్గాలు తెలిపాయి.

## మహానందీశ్వరుని సేవలో జడ్జి తంగమని పూజలు.

మహానంది, ఏప్రిల్ 24 పల్లె వెలుగు - మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమని గురువారం పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారు స్వామి అమ్మవార్లను దర్శించుకొని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం వేదపండితులు వేదఆశీర్వచనం చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.



# కాల్షియం కార్బైడ్ పండ్ల విక్రయాన్ని నిరోధించండి

**-సాంప్రదాయ విధానంలో మగ్గ పెట్టిన మామిడి పండ్లను మాత్రమే విక్రయించండి**
**-జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . పల్లె వెలుగు ):సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పండ్ల దుకాణాల వ్యాపారులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు, షాషావలి, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, డిపిఓ జమ్మివల్లా, ఎడి మార్కెటింగ్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ సీజనల్ పండ్లు పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిరోధించి వినియోగదారుల ఆరోగ్య రక్షణకు తోడ్పాటు అందించేందుకు పండ్ల దుకాణదారులు సహకరించాలని కోరారు. కాల్షియం కార్బైడ్ పండ్లు మాగబెట్టే ప్రక్రియను నిరోధించేందుకు వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. పురపాలక, గ్రామ పంచాయతీలలో ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు ఈ విధానాన్ని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సహజ హార్మోన్ ఎథిలిన్ గ్యాస్ చేయడం ద్వారా మామిడి పండ్లను మాగబెట్టవచ్చన్నారు. ప్రజలకు హాని కలిగించే కాల్షియం కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. కాల్షియం కార్బైడ్ వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శీతల గిడ్డంగిలో ఎథిలిన్ ఉపయోగించి పండ్లు మాగబెట్టే పద్ధతులపై వ్యాపారులు, విని యోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది అధికంగా శాంపిల్స్ సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ, మునిసిపల్ సిబ్బందికి ఈ అంశంపై అవగాహన కల్పించాలన్నారు.

# నిత్యకళారాధన- తోలుబొమ్మలాట



శ్రీశైల దేవస్థానం. శ్రీశైలం 24 ( పల్లె వెలుగు ) దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) (2103,2024) శ్రీ వై.వి. నరసింహారావు, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారిచే రామాయణం-సుందరకాండ పై తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని సత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో కథకులుగా వి. నరసింహారావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని వి. రమణరావు, కొండమ్మ, రమణమ్మ, కె. నాగేశ్వరరావు, ని. చిరంజీవి తదితరులు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ వృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

# పటిష్ట ఓటర్ల జాబితాను రూపొందిస్తాం



**-జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . పల్లె వెలుగు
ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగించేందుకు నిర్వహణను మరింత పటిష్టం చేస్తామని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పటిష్టమైన ఎన్నికల జాబితా, నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, బీఎస్పీ తరఫున కొట్టం శ్రీనివాసులు, సిపిఎం తరఫున కే శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ తరఫున రియాజ్ భాషా, వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున సాయిరాంరెడ్డి, జనసేన పార్టీ తరఫున రవికుమార్, ఎలక్షన్ సూపరిండెంట్ జయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు పటిష్టమైన ఓటర్ల జాబితా రూపొందించి ఎన్నికల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకున్న తీసుకుంటున్నట్లు తెలిపారు. గత సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిబంధనల మేరకు ఎన్నికల సంఘానికి నివేదించామన్నారు.
రాజకీయ పార్టీలు బూతు ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జాయింట్ కలెక్టర్ పార్టీ ప్రతినిధులను సూచించారు. సిపిఎం పార్టీ తరఫున నర్సింహులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులతో పాటు డెత్ ఓటర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు. జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్ల స్లిప్పులలో పేర్లతో పాటు ఫోటో కూడా ఉంటే సులువుగా ఓటర్లు గుర్తించవచ్చని ఇందుకు తగు చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు.

## అబ్బీపురం గ్రామంలో పెద్దమ్మ తల్లికి ముడుపులు కట్టి ప్రత్యేక పూజలు



మహానంది ఏప్రిల్ 24 పల్లె వెలుగు :- మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో పెద్దమ్మ దేవరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా గ్రామ పెద్దలు, ప్రజలు ఆధ్వర్యంలో గురువారం పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకుని పెద్దమ్మ జాతర ఉత్సవంలో భాగంగా ముడుపులు కట్టే కార్యక్రమం నిర్వహించారు. తప్పెట్లు, మేళతాళాలతో ఆలయం వరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 29, 30వ తేదీల్లో పెద్దమ్మ దేవర నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత.



నందికొట్కూరు ఏప్రిల్ 24( పల్లె వెలుగు ) లక్ష్మాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం ఎస్సై చంద్రశేఖర్ గ్రామ వైసీపీ నాయకులు షేక్ ఉస్మాన్ భాష లు నగదు బహుమతిని అందజేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం నిర్వహించిన క్రికెట్ లీగ్ పోటీలలో గత పది రోజులుగా 36 టీం లు పోటాపోటిగా ఆసక్తికరంగా కొనసాగాయి. చివరకు మొదటి బహుమతి గా నాగేంద్ర గౌడ్ టీం 15000, రెండో బహుమతిగా పాతకోట టీం 10.000, నందికొట్కూరు టీం 5000, లక్ష్మాపురం టీం 3 000,స్థానాల్లో నిలిచి బహుమతులను అందుకున్నారు. క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఎస్సై చంద్రశేఖర్ మరియు వైయస్సార్సీపి నాయకులు షేక్ ఉస్మాన్ భాష లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలో మార్పు రావాలి
## పోలీసులకు సహకరించండి
### సీఐ షేక్ రోషన్,ఎస్సై విద్యాసాగర్ రావు



కమలాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 24 దొంగతనాల నిర్మూలనకు ప్రజలలో మార్పు వచ్చి పోలీసుల కు సహకరించాలని ఎస్సై విద్యాసాగర్ రావు తెలిపారు. ఈ మధ్యకాలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలను అరికట్టుటలో భాగంగా, దొంగతనాల గురించి మరియు దొంగతనాలను అరికట్టుట గురించి కడప ఎస్ పి ఈజీ . అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ రోషన్ ఆధ్వర్యంలో కమలాపురం టౌన్ మరియు కమలాపురం చుట్టుపక్కల గ్రామాల నందు ప్రజలకు దొంగతనాలను అరికట్టుటకు తీసుకొనవలసిన జాగ్రత్తలను, సూచనలను తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటిని వదిలి వెళ్లే సమయంలో ఇంటిలో బంగారు, నగదు మరియు ఇతర విలువైన వస్తువులు ఉంచకుండా మరియు దొంగతనం జరగకుండా ఉండుటకు తగు జాగ్రత్తలు తీసుకొని అదే సమయంలో భద్రత దృష్ట్యా సి సి కెమెరాలను ఏర్పరచుకొవలన్నారు మరియు ఆడవారు ఇంటి నుండి బయటకు వచ్చే సమయం లో తాము ధరించిన బంగారు నగలు స్నాచింగ్ జరగకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసువారికి సహకరించాలన్నారు మీ ఏరియాలలో ఎవరైనా అనుమానితంగా సంచరిస్తే వెంటనే కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కి 9121100529 లేదా కమలాపురం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కి 9121100532 కు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు , సదరు విషయాలను ప్రజలకు చేరేలా బుధవారం ఆటో కు లౌడ్ స్పీకర్ ను బిగించి, సదరు లౌడ్ స్పీకర్ సహాయంతో పై విషయాలను ప్రజలకు తెలియజేస్తూ ఆటో కమలాపురం టౌన్ మరియు కమలాపురం మండల పరిధిలోని గ్రామాల నందు అవగాహన కల్పించామన్నారు . కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి దొంగతనాలను నిర్మూలించడంలో పోలీసులకు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నార.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



జూపాడుబంగ్లా ఏప్రిల్ 24 పల్లె వెలుగు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీపీ సువర్ణమ్మ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 73 వ రాజ్యాంగ సవరణ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొంది అమల్లోకి వచ్చిన సందర్భంగా ఏటా ఏప్రిల్ 24న ఈరోజు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. మండ్లేము గ్రామ సర్పంచ్ కురుపమ్మ మరియు జూపాడుబంగ్లా 1 ఎంపీటీసీ మోతే వెంకటమ్మ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పంచాయతీరాజ్ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా జరిగిన శ్రీశ్రీశ్రీ తిమ్మ గురుడు స్వామి రథోత్సవం



గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 24 వ తారీకు గూడూరు మండలంలోని శ్రీశ్రీశ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవం మేళ తాళాలతో డబ్బు దరువులతో అశేష భక్త జనాల మధ్యఅంగరంగ వైభవంగా జరిగింది గోవిందా గోవిందా గోవిందా అంటూ జయ జయ ధ్వనుల మధ్య రథోత్సవ ముందుకు సాగింది ఈ రథోత్సవం రోజు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఘనంగా పండుగ జరుపుకుంటారు ఈ రథోత్సవం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండే కాక తెలంగాణ కర్ణాటక నుండి భారీగా భక్తులు వచ్చారు ఈరతోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు ఎస్సై తిమ్మయ్య పాల్గొని వారి సిబ్బందితో కలిసి భారీ వస్తు నిర్వహించారు

## అటవీ పునరుద్ధరణ ప్రాజెక్టును ప్రారంభించిన కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్



సిద్దవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 24 మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి జెఎంజె కళాశాల సమీపంలోని రాజీవ్ స్మృతి వనంలో గురువారం అటవీ విభాగం ఆధ్వర్యంలో కడప స్థానిక అటవీ పునరుద్ధరణ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కడప జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ,స్థానిక జాతి చెట్లను అటవీ ప్రాంతాల్లో, ఇతర ప్రదేశాల్లో అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అడవి జంతువుల రక్షణపై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అటవీ సంరక్షణలో భాగంగా నర్సరీల ఏర్పాటుపై దృష్టి సారించాలని,నాణ్యమైన మొక్కలు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. వర్మీ కంపోస్ట్ (ఎరువు) తయారీ విధానాన్ని ప్రజలకు వివరించారు. ఇది మొక్కల పెంపకంలో ముఖ్యమైన పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. సమావేశంలో ప్రజలు,స్వచ్ఛంద సంస్థల సభ్యులు,అటవీ శాఖ సిబ్బంది తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. స్థానికంగా స్థానిక జాతి వృక్షాల పెంపకం పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్,కడప డ్వామా ఏపీడి సోమశేఖర్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీవోలు, సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారిణి కళావతి,అటవీ శాఖ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు







జూపాడుబంగ్లా ఏప్రిల్ 24 పల్లె వెలుగు జూపాడుబంగ్లా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటినట్లు మండ్లేము జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం గిరిధర్ రెడ్డి తెలిపారు. మండ్లేము జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు బి.కల్పన577 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఎం.అక్షయ 535 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ, పి. నజీర్ అహ్మద్ 520 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జూపాడుబంగ్లా మండలం మొత్తానికి బి. కల్పన 577 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎం గిరిధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు అభినందించారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు
### పుష్పగిరి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ..

వల్లూరు, పల్లె వెలుగు ఏప్రిల్ 24 ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే రెండవ దక్షిణ కాశి పుష్పగిరి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కడప దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ తెలిపారు, బుధవారం వల్లూరు ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్నతో కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా అన్ని ఏర్పాట్లను చేశామన్నారు, ఈ బ్రహ్మోత్సవాల్లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్లను దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు, ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు, టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ నిమ్మకాయల రమణారెడ్డి, కోట్లూరు కృష్ణారెడ్డి, దేరంగుల, టిడిపి నాయకుడు ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, మండల టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకుడు సుధా మదన్మోహన్ రెడ్డి, వేటూరి రామచంద్ర రెడ్డి, బూత్ నెంబర్ మల్లికార్జున్రెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం పరిధిలోని భూదాన్ భూములకు సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ భూముల్లో అక్రమాలు జరిగాయని, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్ పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ భూములపై ఎలాంటి లావాదేవీలు జరపవద్దని స్పష్టం చేసింది. ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వంతో పాటు ఈడీ, సీబీఐ, పిటిషన్లో పేర్కొన్న అధికారులు, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసింది. మహేశ్ అనే వ్యక్తి ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. నాగారం గ్రామంలోని భూదాన్ భూములను కొందరు ఉన్నతాధికారులు తమ పలుకుబడిని ఉపయోగించి, చట్టవిరుద్ధంగా బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తన పిటిషన్లో ఆరోపించారు.

# ఒంటిమిట్ట గ్రామపంచాయతీలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 24**
మండల కేంద్రమైన వంటివిట్ట గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలకు గ్రామసభ సమావేశమ ఉప సర్పంచ్ శ్రీమతి పసుపులేటి భారతి గహ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి సయ్యద్ ఖాదర్ బాషా హాజరై గ్రామపంచాయతీ వ్యవస్థ 1992 73వ రాజ్యాంగ సట్టా సవరణ జరిగినది 1993 ఏప్రిల్ 24 న అమలులోకి రావడం జరిగినది 2010ఏప్రిల్ 24 న పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గౌరవ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రారంభించడం జరిగినది పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి జనన మరణ ధ్రువీకరణ పత్రం వదులుకొని మానవుడు పుట్టినప్పుడు నుండి చనిపోయే వరకు కూడా అన్ని సౌకర్యాలు గ్రామపంచాయతీ ద్వారా కల్పించబడుచున్నవి దేవదేవుడైనటువంటి ఏకశిలా నగరంలో గ్రామ ప్రజలు పుట్టడం చాలా పుణ్యఫలం ప్రజలందరూ ఒంటిమిట్ట గ్రామంలో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లకు శాలువాలతో సత్కరించి వారికి పప్పు ఉప్పు చక్కెర కాయగూరలు ఒక్కొక్కరికి 1000 రూపాయలు విలువ చేసే వస్తువులను జిల్లా పంచాయతీ అధికారి వారి మరియు ఉపసర్పంచ్ చేతులు మీదుగా అందజేయడం జరిగినది ఈ




కార్యక్రమంలోగ్రామ ప్రజలు వార్డు మెంబర్లు గ్రీన్ అంబాసిడర్స్ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ...కొవొత్తుల ర్యాలీ...మృతులకు నివాళులు..






**ఆత్మకూరు ఏప్రిల్ 24 పల్లె వెలుగు**
భారత భూభాగంలోని కాశ్మీర్ లోకి పాకిస్తాన్ ఉగ్రవాదులు చొరబడి అత్యంత కిరాతకంగా 28 మంది భారత పర్యాటకులను కాల్చి చంపిన సంఘటనపై నంద్యాల జిల్లా ఆత్మకూరు లో విశ్వహింద పరిషత్, జనసేన, పలు ధార్మిక సంఘాలు, నిరసనకు దిగాయి. తీవ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు విడిచిన మృతులకు గౌడ్ సెంటర్లో శ్రద్ధాంజలి ఘటించి.. భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులను ఈ దేశం నుంచి ఏరి వేయాలంటే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించాలని పలు ధార్మిక సంఘాలు భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో భారతీయ యువత మొత్తం ఏకమై కాశ్మీర్ సరిహద్దుల దాకా వెళ్లి పాకిస్తాన్ పై యుద్ధం చేసి పాకిస్తాన్ ఆక్రమించిన కాశ్మీర్ భూభాగాన్ని మొత్తం తిరిగి స్వాధీనం చేసుకొని భారతమాతకు కానుకగా ఇస్తామని యువత అమరవీరుల చిత్రపటాల ఎదుట ప్రమాణం చేశారు. జనసేన ప్రతినిధులు ఉగ్రవాదుల కాల్పులలో ప్రాణాలు విడిచిన అమరులకు సెల్యూట్ చేసి అంజలి ఘటించారు. భారత ప్రభుత్వం తక్షణమే పాకిస్తాన్ పై చర్యలు తీసుకొనకపోతే ... ఈ భారతదేశంలోని ఏ పౌరుడికి భద్రత లేదని. భారత ప్రధాని వెంటనే స్పందించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన యాత్రికుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఉండగానే ఇలాంటి ఘటన లో పునరావతం కాకుండా ప్రతిష్ట భద్రత చేపట్టా లని డిమాండ్ చేశారు,

## జొన్నల కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మేలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





### గత ప్రభుత్వంలో రైతులు ఎక్కువగా చనిపోయింది కడప జిల్లాలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 24, పల్లె వెలుగు**
జొన్నల కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మెలని, ఈ కేంద్రం ద్వారా రైతులు యిబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నూతన జొన్నల కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కేంద్రం పెట్టడం ముఖ్యం కాదని రైతులకు త్వరగా అకౌంట్లో డబ్బులు వచ్చేలాగా చూసుకోవాలన్నారు. రైతులు టెస్టింగ్ ల కోసం చాలా దూరం వెళ్ళాల్సిన అవసరం లేకుండా ఆళ్లగడ్డలోనే టెస్టింగ్ చేపించే లాగా చూసుకుంటానని అన్నారు. సి ఎం ఆర్ మిల్స్ తిరుపతి లోనే ఉందని, రైతుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడి ఆళ్లగడ్డలో సి ఎం ఆర్ మిల్స్ పెట్టిస్తానని ఆమె భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో రైతే రాజు అంటూ మాయ మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టారని గత ప్రభుత్వం ఎందుకు అంటున్నాను అంటే అది హిట్లర్ పాలన కనుక ఎక్కువగా చనిపోయింది కడప జిల్లాలోనే, రైతులు ఈ క్రాప్ కచ్చితంగా చేయించుకోవాలని పంట చేతికి వచ్చిన తర్వాత తగ్గిపోయింది ఏదైనా నష్టం జరిగితే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేలాగా ఈ క్రాప్ చేయించుకోవాలని ఎమ్మెల్యే రైతులకు తెలిపారు రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతే దేశానికి వెన్నుముక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు . దివంగత మాజీ ఎమ్మెల్యే భూమా శోభా నాగిరెడ్డి వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాషా, సివిల్ సప్లై డిఎం రాజ్ నాయక్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీ నారాయణస్వామి, ఏ డి ఏ లు రామ్మోహన్ రెడ్డి,సుధాకర్,వ్యవసాయ టెక్నికల్ అధికారి ప్రసాద్ ఏవోలు కిషోర్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి సుమతి ప్రమీల, మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ సురేష్, ప్రసాద్ రెడ్డి, సిబ్బంది డీసీఎంఎస్ మేనేజర్లు ప్రవీణ్,రవి సిబ్బంది, వ్యవసాయ శాఖ ఏ ఏ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా మండల రథసారథి కన్వీనర్ గణేష్ పుట్టినరోజు వేడుకలు



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 24:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల రథసారథి కన్వీనర్ గణేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు కే నరసింహమూర్తి మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, జయ కుమార్ వారితోపాటు మండల నాయకులు కలిసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ మండలంలోని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై నేనున్నానంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తూ అలానే పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషిగా ఎల్లవేళలా మడకశిర నియోజకవర్గ రథసారథి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వారి ఆదేశాలను అనుసరిస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు, పార్టీ నాయకుల కష్టసుఖాలను పంచుకుంటూ ఇప్పటివరకు ఎలాంటి మచ్చ లేకుండా కన్వీనర్ పదవిలో కొనసాగుతూ ఉండడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని హాజరైన అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకాంక్షించారు. అనంతరం నా పుట్టినరోజు సందర్భంగా అంతులేని ప్రేమ ప్రత్యక్షంగాను, పరోక్షంగాను మరియు ఫోన్ ద్వారా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ముఖ్యంగా అమరాపురం మండలం వజ్రం లాంటి కార్యకర్తలకు, నాయకులకు, లీడర్లకు, నా అభిమానులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయుల పై కన్నెత్తి చూడాలంటే భయపడే విధంగా చర్యలుండాలి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . పల్లె వెలుగు ):**నంద్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో 28 మంది అమాయక భారతీయులపై ఉగ్రవాదులు జరిపిన ఉగ్రదాడిని ఖండిస్తూ నిర్వహించిన కోవొత్తుల నిరసన ర్యాలీలో ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం పర్యాటక ప్రదేశంలో అమాయక భారతీయులపై ఉగ్రవాదులు జరిపిన దాడి మన దేశ సార్వభౌమత్వం పై జరిగిన దాడి అని అన్నారు.ఇలాంటి ఘోరమైన ఘటనలు మానవత్వాన్ని చిదిమేస్తున్నాయన్నారు, దేశ భద్రతను అణచివేయాలన్న ఉగ్రవాద శక్తుల ప్రయత్నాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. ఈ దాడులు మరోసారి పునరావృతం కాకుండా ఉగ్రవాదులకు తగిన గుణ పాఠాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ భద్రతకు సవాళ్లు ఎదురైతే భారతీయులందరూ కుల మత వర్ణ భేద తేడా లేకుండా ఏకమై ఈ ఉగ్రవాద చర్యలను తిప్పి కొట్టాలన్నారు. ఈ ఉగ్ర దాడిలో బలైన 28 మంది భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారందరికీ భారతదేశ ప్రజలందరూ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.



## ఉగ్రదాడికి నిరసనగా బిలకల గూడూరు గ్రామంలోక్యాండిల్ ర్యాలీ జనసేన పార్టీ అధ్వర్యంలో..



**పల్లె వెలుగు గడివేముల.** గడివేముల మండలం పరిధిలో ఉన్న బిలకలగూడూరు గ్రామంలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు అసువులు బాశారు. ఈ దాడిని ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో (కాటిపోగు వెంకటేశ్వర్లు) మరియు కూటమినేతలు ఉగ్రదాడిని ఖండించారు. ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు,ఉగ్రదాడికి నిరసనగా ఇవాళ(గురువారం) సాయంత్రం బిలకల గూడూర్ గ్రామంలో క్యాండిల్ ర్యాలీ నిరసన చేపట్టి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమినేతలు, జయ ప్రకాష్ రెడ్డి,ఫారుక్,వలి బాషా, కూటమి నేతలు పాల్గొన్నారు.

## తిమ్మ గురుడు జాతర సందర్భంగా కబడ్డీ పోటీలు



**గూడూరు పల్లె వెలుగు 24 తారీకు** గూడూరు నగర పంచాయతీలు శ్రీ శ్రీ తిమ్మ గురుస్వామి జాతర సందర్భంగా 25 వ తారీకు అనగా నేడు కోట్ల టీం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా పోటీల పోస్టర్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు పోటీలో పాల్గొనదలచిన వారు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు తిమ్మ గురుడు స్వామి జాతర సందర్భంగా కోట్ల టీం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కేడీసీసీ డైరెక్టర్ రాజారెడ్డి మాజీ నీటి సంగం అధ్యక్షులు చెట్టు కింద మద్దిలేటి మాజీ వాల్మీకి సంఘంము ఉపాధ్యక్షులు సంఘాల మధు చెట్టు కింది నారాయణ. అంప్పమ్మా గారి సుంకన్న. రైతు సంఘం కార్యదర్శి రేవుల గోవిందు విబి కిషోర్ వర్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

**సిద్దవటం పల్లె వెలుగు ఏప్రిల్ 24** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి.మండల కేంద్రమైన సిద్ధోటంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ సభా భవనంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో పణి రాజకుమారి మాట్లాడుతూ పంచాయతీరాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థ గర్వకారణమని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చేయుటకు అధికారులు గ్రామస్థాయిలో పంచాయతీలను కల్పించారు.అందులో భాగస్వాములైన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీరాజ్ శాఖ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు వారి ఆధ్వర్యంలో కన్వీనర్ గణేష్ జన్మదిన వేడుకలు



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 24:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సహకార బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో మండల కన్వీనర్ గణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పేస్వామి, మంజునాథ్, చెన్నప్ప, సీఈవో మంజునాథ, ఈ రాజు, క్లర్క్ దేవరాజు, కంప్యూటర్ ఆపరేటర్ తిమ్మన, విశ్వనాథ, గుండ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో అన్ని ప్రైవేట్ స్కూళ్లలో 25% ఉచిత సీట్లు

**అమరావతి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 24** ఏపీలో అన్ని ప్రైవేట్ స్కూళ్లలో పేదల పిల్లలకు 2025-26 విద్యాసంవత్సరం లో 25% ఉచిత ప్రవేశాలకు షెడ్యూల్ వెలువడింది. ఫస్ట్ క్లాస్లో సీట్ల కోసం ఈ నెల 28నుంచి మే 15వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. చిరునామా ధ్రువీకరణకు పేరెంట్స్ ఆధార్ కార్డ్/ ఓటరు కార్డు/ రేషన్ కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/ విద్యుత్ బిల్లు అవసరం. విద్యార్థుల వయసు 01.06.2025 నాటికి ఐదేళ్లు నిండి ఉండాలి.



# దేశ సమగ్రత, భద్రత విషయంలో ప్రజలంతా ఏకతాటిపైకి రావాలి





## ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ ప్రగతిని ఎవరూ అడ్డుకోలేరు
-ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన సీఎం

మృతులు చంద్రమౌళి, మధుసూధన్ కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటన

విశాఖపట్నం, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 23 పల్లె వెలుగు జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, దేశ సమగ్రత-భద్రత విషయంలో ఏకతాటిపైకి రావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకెళ్తున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి జె.ఎస్. చంద్రమౌళి భౌతికకాయాన్ని విశాఖపట్నం వెళ్లి సందర్శించిన ఏపీ సీఎం చంద్రబాబు... నివాళులు అర్పించారు. చంద్రమౌళి మృతదేహంపై జాతీయ జెండా కప్పారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి** జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగింది. విహారయాత్రకు వెళ్లిన వారిపై విచక్షణారహితంగా దాడులు జరిపారు. మన రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఎస్ బి ఐ ఉద్యోగి చంద్రమౌళి, ఐటీ ఉద్యోగి మధుసూధన్ టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇద్దరు వ్యక్తులు వచ్చి ఒక్కసారిగా కాల్పులతో విరుచుకుపడ్డారని ప్రత్యక్షసాక్షి శశిధర్ చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం.

**అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులు** ప్రధాని మోదీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. నాలుగేళ్లుగా జమ్మూకాశ్మీర్ లో కేంద్రం తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఉపాధి, అభివృద్ధికి నాంది పలకడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. ఈ సమయంలో ఉగ్రదాడి బాధాకరం. టెర్రరిస్టులు భారత్ ను ఏం చేయలేరు. మన దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది. సమర్థవంతమైన నాయకత్వం ఉంది. ఇలాంటి చిన్న చిన్న సంఘటనలతో ఏదో చేద్దామనుకోవడం వారి అవివేకం. అమెరికా వైస్ ప్రెసిడెంట్ మన దేశానికి రావడం, మన ప్రధాని విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో దాడి వెనుక కుట్ర కోణం ఉండే ఉంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు దేశమంతా సమైక్యంగా నిలబడాలి. ప్రధాని మోదీ నాయత్వంలో కేంద్రం చేసే ప్రతి కార్యక్రమానికి సంఘీభావం తెలపాలి.

**దేశ భద్రతను దెబ్బతీయాలని చూస్తే వారి ఆటలు సాగవు**
దేశ సమగ్రత, భద్రతను దెబ్బతీయాలని చూసే వారి ఆటలు సాగవు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. జమ్మూ ఉగ్రదాడి నేపథ్యంలో విశాలమైన తీరప్రాంతం ఉన్న మన రాష్ట్ర భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. పోలీస్ వ్యవస్థను సమర్థవంతంగా నడిపిస్తాం. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకువెళ్తాం. మేధావులు, ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. క్లిష్ట సమయంలో కేంద్రానికి పూర్తిగా సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

# ఘనంగా భూమా శోభా నాగిరెడ్డి 11వర్ధంతి



ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 24, పల్లె వెలుగు దివంగత నేత భూమా శోభా నాగిరెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆళ్లగడ్డ పట్టణ శివారులోని భూమా ఘాటు లో భూమా శోభ నాగిరెడ్డి చిత్ర పటానికి, విగ్రహానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలలో భాగంగా భూమా అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి రక్తదానం చేశారు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్త దాతలకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భూమా అభిమానులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# ఉగ్రవాదులు నడిరోడ్లు ఉరితీయాలి

## జనసేన పార్టీ నాయకులు మారచు గురుబాబు...





నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 24 పల్లె వెలుగు ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో 3 రోజులపాటు సంతాప దినాల ప్రకటించాలని జనసేన పార్టీ కార్యాలయం నుండి సమాచారం అందడంతో అందులో భాగంగానే నంద్యాల నియోజకవర్గం పట్టణంలో గాంధీచౌక్ లో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు మారచు గురుబాబు మాట్లాడుతూ, జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. ఎందుకంటే ఇలాంటి వారిని ఉరి తీయాలి ఎందుకంటే ఏకంగా ఎన్కౌంటర్ చేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలియజేశారు....

# రైతన్నల పంట పొలాలను పరిశీలించిన నంద్యాల జిల్లాఆధికారులు.



పల్లె వెలుగు గడివేముల.. నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని బూజునూరు మరియు బిలకలగూడూరు గ్రామాల రైతు సోదరుల పంట పొలాలను నంద్యాల జిల్లా ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు పరిశీలించారు.బిలకలగూడూరు గ్రామ సమీపాన వెలిసిన జెఎస్డబ్ల్యు జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి వెలబడుతున్న కాలుష్యం వల్ల తమ పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, గ్రామంలో బోర్ల నీరు భూగర్భ జలం తక్కువైందని సరైన త్రాగు నీరు అందక ఇబ్బందులు పడవలసి వస్తుందని అధికారులకు తెలిపారు. కంపెనీ రహదారి మార్గంలో స్టూడియో లెక్కలు పూర్తిగా తొలగించి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయి అధికారుల దృష్టికి గ్రామ ప్రజలు తెలిపారు, అనంతరం రైతు సోదరుల పంట పొలాలు ఏ మేరకు దెబ్బతిన్నాయో నంద్యాల జిల్లా ఉన్నతాధికారులతో పరిశీలించి రైతు సోదరులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గురువారం నంద్యాల జిల్లా ఆర్డీవో మహేశ్వర్ రెడ్డి,ఏఎస్పి ఆల్ ఫెన్సా మంద జావలి,బిలకల గూడూరు మరియు బూజునూరు గ్రామాల పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గడివేముల గ్రామ రెవెన్యూ సిబ్బంది, తాసిల్దార్ వెంకటరమణ,ఎస్ఐ సిసి.నాగార్జున్ రెడ్డి మరియు బూజునూరు,బిలకలగూడూరు,గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాలలో నంద్యాల పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ మూడో బ్రాంచి విద్యార్థుల ప్రభంజనం.





నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 24 పల్లె వెలుగు ) నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనపర్చిన మా విద్యార్థులు. 1. ఎల్ ద్వారకామృత 592/600. 2. బి ప్రణీత రెడ్డి 589/600. 3. ఆర్ సహస్ర 582/600. 4. బాలాజీ 580/600. 550 మార్కులకు పైగా23 500 మార్కులకు పైగా43విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఏజీఎం సురేష్ గారు పాల్గొని గడిచిన సంవత్సరాలనుండి ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అధిక మార్కులు సాధిస్తూ రావడం అభినందనీయం అని తెలిపారు. అనంతరం ఆర్ఐ కోటయ్య చౌదరి మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండడం, అలాగే మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపొందించుకొని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేటట్లుగా బోధించడమే అని తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మౌలా బిబి మేడం అభినందిస్తూ విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు విద్యార్థుల ఫలితాలకు కృషిచేసిన డీన్ షాలు, కోఆర్డినేటర్ గోవింద్ ని, ఏవో రాఘవేంద్ర ని,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సురేష్ , ఆర్ ఐ కోటయ్య చౌదరి , ప్రిన్సిపాల్ మాలా బీబీ మేడం , డీన్ షాలు, కోఆర్డినేటర్ గోవింద్ , ఏవో రాఘవేంద్ర,ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు భువనేశ్వరి,లక్ష్మీదేవి పద్మావతి మేడం ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా భూమా శోభా నాగిరెడ్డి 11వర్ధంతి




సిరివెళ్ల పల్లె వెలుగు దివంగత నేత భూమా శోభా నాగిరెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా గురువారం సిరివెళ్ల మండలంలోని మోత్కులపల్లి గ్రామంలో భూమా శోభ నాగిరెడ్డి చిత్ర పటానికి, భూమా వేణుగోపాల్ రెడ్డి (సర్పంచ్) పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలలో ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు నాయకులు భూమా అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తీవ్రవాద దాడి పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# కొవ్వొత్తుల ర్యాలీ .



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 పల్లె వెలుగు 25.04.2025 రోజున అన్ని మండల లాలో నిర్వహించాలి... ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారు.. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గార్ల సూచనల మేరకు జమ్ము కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి ఖండిస్తు ఉగ్రదాడిలో తమ ఆత్మీయుల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని తేదీ : 25.04.2025 అనగా శనివారం రోజున సాయంత్రం అన్ని మండల కేంద్రలలో సాయంత్రం 05.30 గంటల నుండి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాలి అని తెలియజేస్తూ ... మీ. సోదరుడు పైడకుల కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు

# గుబాలిస్తున్న చామంతి.

## సువాసనలు వెదజల్లుతున్న శ్రీ ఓంకారేశ్వర వెజిటేబుల్స్ నర్సరీ.





శిరివెళ్ల (బోయలకుంట్ల) మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామ పరిధిలో గల శ్రీ ఓంకారేశ్వర వెజిటేబుల్ నర్సరీ లో సువాసనలు వెదజల్లుతున్నాయి. బెంగళూరు నుండి తేచ్చిన మూడు రకాల చామంతి మొక్కలు పెరిగి పెద్దవై పూలు పూస్తూ ఆహ్లాదకర సౌందర్య వాతావరనాన్ని సృష్టించడమే కాకుండా మైమరిపించే సువాసనలతో నర్సరీ ప్రజలను ఆకట్టుకుంటుంది. శ్రీ ఓంకారేశ్వర వెజిటేబుల్ నర్సరీలో సువాసనలు వెదజల్లుతూ ఉన్న చామంతి పూలు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నట్లు సమాచారం. వ్యాపారులు నర్సరీ వద్దకు వచ్చి కొనుగోలు చేసి చామంతి పూలు తీసుకువెలుతుంటారని పండుగలు పెళ్లిళ్ల సమయంలో చామంతి పూలకు మరింత డిమాండ్ ఉంటుందని ఓంకారేశ్వర వెజిటేబుల్ నర్సరీ ప్రోపరేటర్ జింకల నారాయణ అన్నారు. ప్రస్తుతం చామంతి దిగుబడి ఆశాజనకంగా ఉండగా మరోవైపు పలు రకాల పచ్చిమిరపకు సంబంధించి మిరప విత్తనాలను నార పెంచేందుకు సర్వం సిద్ధం చేశామని ఈ మిరప విత్తనాలు మే నెల మూడవ వారంలో మిరప నాటు దశకు వస్తుందని ఈ మిరప కేవలం పచ్చిమిరపకాయలకు మాత్రమే ఉపయోగిస్తారని ఈ సీజన్ ముగిసిన వెంటనే తిరిగి పండు వట్టిమిరపకాయలకు సంబంధించిన మిరప విత్తనాల సాగు సైతం చేపడుతామని జింకల నారాయణ పేర్కొన్నారు.

## భారతీయ ముస్లింలకు అసదుద్దీన్ ఒవైసీ పిలుపు, పాకిస్తాన్‌పై ఆగ్రహం

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ ఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ, శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ముస్లింలందరూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రదాడి అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలోనూ ఆయన పాల్గొన్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉగ్రవాదుల హేయమైన చర్యకు నిరసనగా రేపటి (శుక్రవారం) ప్రార్థనల్లో ముస్లింలు పాల్గొనాలని, ఆ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించాలని అసదుద్దీన్ ఒవైసీ కోరారు. తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయాలని సూచించారు. పాకిస్తాన్ అన్ని నిబంధనలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పాకిస్తాన్ మీద ఎలాంటి చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొంటూ, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏ మతమూ ఇలాంటి దాడులను సమర్థించదని, శాంతికి ప్రతీక అయిన ఇస్లాం మతం కూడా హింసకు, దాడులకు వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.

**అఖిలపక్ష సమావేశంలో భాగస్వామ్యం** పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ పార్టీల అగ్ర నేతలతో పాటు అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. ఈ భేటీలో ఉగ్రదాడి అనంతరం తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే చర్యలకు తమ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ఒవైసీ తెలియజేశారు.

# పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ.

## ఉగ్రదాడి మృతులకు నివాళు లర్పించిన టిపిటిఎఫ్

**కేసముద్రం, ఏప్రిల్ 24( పల్లె వెలుగు :** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను, వారికి సహకరించిన పాకిస్తాన్ ని కోలుకోలేని దెబ్బ కొట్టాలని మరొకసారి ఈ దుస్సాహసం చేయాలంటే నరాల్లో వణుకు పుట్టేలాగా ప్రతీకారం తీర్చుకోవాలని కేసముద్రం టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజులు సంయుక్తంగా డిమాండ్ చేశారు. పహల్గాంలో అసువులు బాసిన పర్యాటకుల మృతికి సంతాపంగా టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ పక్షాన నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ పహల్గాం కాశ్మీర్ సమీపంలో అత్యంత సుందరమైనదని, ఎండాకాలంలో చూసి తరించాలని భావించి ప్రపంచ నలుమూలల నుండి పర్యాటకులు వస్తూ పోతూ ఉంటారని వివరించారు. వేసవి సెలవులను చాలా చల్లగా ఎంజాయ్ చేద్దామని కుటుంబ సభ్యులతో కొంతమంది, హనీమూన్ కు కొంతమంది వచ్చారని అన్నారు. కనీసం నడుచుకుంటూ కూడా రాలేని ఈ మైదాన ప్రాంతాన్ని ఎంచుకొని మిలిటరీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులలో మగవారిని మాత్రమే పట్టుకుని హిందువు అని నిర్ధారించుకున్నాకే తుపాకులతో అతి క్రూరంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతం కావడం, తప్పించుకోవడానికి దారి, దాచుకోవడానికి కూడా ఎలాంటి చెట్టు చేమలు లేవని, పక్కనే ఉన్న అడవిలోకి పోకుండా ఆ ప్రాంతానికి చుట్టూ ఫెన్సింగ్ ఉండడం వలన పర్యాటకులకు తప్పించుకోవడానికి మార్గం లేక ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గంలో ఉగ్రవాదులు సృష్టించిన ఈ నరమేధం అతి క్రూరమైన, అతి హేయమైన, పిరికిపంద చర్య అని, ఈ ఉగ్రదాడితో ప్రపంచం ఒక్కసారి ఉలిక్కిపడిందని ఉన్నారు. ఈ భయంకర నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను, దీన్ని పెంచి పోషించిన పాకిస్తాన్ ని ఎట్టి కోశాన ఉపేక్షించవద్దని పాకిస్తాన్ కి చెంపపెట్టు అయ్యే లాగా, ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగేలా భారత్ ప్రతీకార్య చర్య ఉండాలని, మరొకసారి భారత వైపు కన్నెత్తి చూడాలన్న ఎవరికైనా గుండెల్లో, నరనరాల్లో వణుకు పుట్టేలా ప్రతీకార చర్యలు ఉండాలని డిమాండు చేశారు. ఈ ఘోరమైన ఉగ్రదాడిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారందరికీ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అశ్రునివాళి అర్పిస్తుందన్నారు. ఈ ఉగ్ర దాడిని ఖండిస్తూ అన్ని మతాలవారు ర్యాలీలు తీసి నివాళులర్పించి ఐకమత్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.




# బీఆర్ఎస్ సభను సక్సెస్ చేద్దాం...

**- బీఆర్ఎస్ మండల యువ నాయకుడు జంగిలి ఆనంద్**

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచన మేరకు గ్రామ గ్రామాన రజతోత్సవ సభ గోడపత్రికలను విడుదల చేసిన నేతలు.**





ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని బీఆర్ఎస్ మండల యువ నాయకుడు జంగిలి ఆనంద్ కోరారు. గురువారం వెల్దండ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్లను పంపిణీ చేశారు. అన్ని గ్రామాల్లో పోస్టర్లను గోడలకు అతికించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచన మేరకు అన్ని గ్రామాల్లోకి పోస్టర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కేటీఆర్ పిలుపుమేరకు అన్ని గ్రామాల్లో పార్టీ దిమ్మెలు ఏర్పాటుచేసి టిఆర్ఎస్ జండాలు ఆవిష్కరించనున్నట్లు ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో %దీ=ూ% పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్, కే వెంకటయ్య, జంగిలి రవికుమార్, ఏ కుల అంజయ్య, గోరటి సంజీవ్, బాలు నాయక్, సజ్జన్ నాయక్ ఉన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో డి ఎం అండ్ హెచ్ ఓ సమావేశం



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గోపాలరావు

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 24 పల్లె వెలుగు**

ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో మీటింగ్ నిర్వహించారు. ప్రవేట్ హాస్పిటల్ యజమాన్యం తో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలని, హాస్పటల్ యందు ధరల పట్టికలు, సేవలందించే డాక్టర్ల పేర్లను డిస్ప్లే చేయాలని, బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ ఉండాలని ,లేనియెడల , ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్- 2010 ప్రకారం హాస్పిటల్స్ పై చర్య తీసుకోబడుతాయని, నిబంధనలు పాటించని ప్రవేట్ హాస్పిటల్ కు 10.000(పది వేల రూపాయలు)నుండి 5,00,000( ఐదు లక్షల) వరకు జరిమానా విధించబడతాయని తెలిపారు. పి .సి. పి. యన్. డి.( పి సి - పి ఎన్ డి టి ) ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయకూడదని తెలిపారు. ఏవైతే ప్రైవేట్ హాస్పిటల్స్ లింగ నిర్ధారణ చేసినట్లు నిర్ధారణ అయితే వారిపై ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ లో చేసిన వైద్య సేవలను , హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో 5వ తారీకు లోపల నమోదు చేయాలని ఎస్. ఓ సరూప రాణి గారు ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యానికి హెచ్. ఎం. ఐ .ఎస్ పోర్టల్ గురించి ట్రైనింగ్ ఇచ్చినారు. రాబోయే వర్షాకాలంలో



మలేరియా, డెంగు పరీక్షలు చేసినప్పుడు పాజిటివ్ కేసెస్ నిర్ధారణమైనప్పుడు జిల్లా కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తల్లి ఆరోగ్యం మరియు పోషణాధికారి డాక్టర్. శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం శిశు ఆరోగ్యం మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణధీర్ ,డెమో. సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. పూర్ణ సంపత్ రావు, ఎస్. ఓ స్వరూప రాణి ,మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, డి ఈ ఓ నిఖిల్ మరియు ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యం పాల్గొన్నారు.

# అప్పన్న చందనోత్సవ టికెట్ల విక్రయాలు ప్రారంభం

సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం (చందనోత్సవం) టికెట్ల విక్రయాల గురువారం ప్రారంభమయ్యాయి. నిర్ణీత సమయానికి దేవస్థానం ఈఓ కె.సుబ్బారావు పూజలు చేసి, తొలి టికెట్‌ను సింహగిరిపై పాత పీఆర్ఓ ఆఫీసు కౌంటర్‌లో భక్తునికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఈవో అందజేశారు. టికెట్ల కోసం దేవస్థానం రూపొందించిన ప్రత్యేక దరఖాస్తులో పేరు, ఆధార్ కార్డు నంబరు, చిరునామాలను రాసి అందజేయాలి. దాని ఆధారంగా కౌంటర్‌లోని సిబ్బంది రూ.300 లేదా రూ.1000 టికెట్లను స్లాట్స్ కేటాయించి అందజేస్తున్నారు. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ సింహాచలం శాఖలతోపాటు నగరంలోని మరికొన్ని శాఖల్లో, ఆన్‌లైన్‌లో కూడా చందనోత్సవ టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామిపై పూతగా వేసేందుకు చందనం సిద్ధం చేస్తున్నారు. గురువారం ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వామికి నాలుగు విడతలలో 12 మణుగుల చందనాన్ని సమర్పిస్తారు. తొలివిడత చందన చెక్కల అరగదీతను ఏటా చైత్రమాస బహుళపక్ష ఏకాదశినాడు ప్రారంభించడం ఆచారంగా వస్తోంది. అదేక్రమంలో గురువారం సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు తరువాత ముందుగా సిద్ధం చేసిన మంచి గంధపు చెక్కను మంగళవాయిద్యాల నడుమ దేవస్థానం ఈఓ కె.సుబ్బారావుతో కలిసి బేడామండప ప్రదక్షిణయుతంగా అంతరాలయంలోకి తీసుకువెళ్లి పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో సిద్ధంగా ఉంచిన ప్రత్యేక శిలలపై మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ అరగదీయడానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు.

# ఆపరేషన్ కగార్ తో దద్దరిల్లుతున్న దండకారణ్యం





**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 24(పల్లె వెలుగు**

తెలంగాణ -ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో విస్తరించి ఉన్న దట్టమైన దండకారణ్యం ప్రస్తుతం భీకరమైన పోరాట క్షేత్రంగా మారింది. వేల సంఖ్యలో భద్రతా దళాలు కర్రెగుట్టల చుట్టూ బలమైన వలయాన్ని ఏర్పాటు చేశాయి. ఈ భారీ స్థాయి ఆపరేషన్లో భారత వాయుసేన కూడా తనవంతు సహాయం అందిస్తోంది. 'కగార్' అనే పేరుతో కొనసాగుతున్న ఈ సైనిక చర్య ఇప్పుడు తుది దశకు చేరుకుంటున్నట్లు తెలుస్తోంది.

**ముగింపు దశకు చేరుకుంటుందా?** సెర్చింగ్ ఆపరేషన్ను తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టు పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఇటీవల భారత ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. అయితే.. కేంద్ర ప్రభుత్వం వారి అభ్యర్థనను పూర్తిగా తిరస్కరించిందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే గురువారం ఉదయం మావోయిస్టులకు, భద్రతా దళాలకు మధ్య తీవ్రమైన ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి 31 నాటికి మావోయిస్టుల ఉనికిని పూర్తిగా తుడిచిపెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగానే దండకారణ్యంలో 'కగార్' ??? పోరాటం కొనసాగుతోంది.

**పది వేల మంది జవాన్లతో కూంబింగ్** కొద్ది రోజుల క్రితం మావోయిస్టు పార్టీ ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలక్క ఒక ప్రత్యేక లేఖను పంపింది. 'కగార్' ఆపరేషన్ ను వెంటనే నిలిపి వేయాలని భద్రత దళాలను వారి నిర్దేశిత క్యాంపు లకే పరిమితం చేయాలని ఒక నెల రోజులపాటు సెర్చింగ్ ఆపరేషన్ నిలిపివేయాలని స్పష్టంగా కోరారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వారి విజ్ఞప్తిని ఏమాత్రం పట్టించుకోలేదు. దీనికి విరుద్ధంగా కొద్ది రోజుల క్రితం బొకారో జిల్లాలో జరిగిన ఒక ఎదురు కాల్పుల ఘటనలో కేంద్ర కమిటీకి చెందిన ముఖ్య నాయకుడు వీక్ తో పాటు 8 మంది మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం మరింత ప్రమతమైంది. తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో అత్యున్నత స్థాయి భద్రత హెచ్చరిక ప్రకటించింది. మావస్తులకు సురక్షిత ప్రాంతంగా స్థావరంగా మారిన కర్రగుట్టల ప్రాంతంలో వేలాది మంది భద్రతా దళాలను మోహరించింది. సుమారు పదివేల మందికి పైగా జవాన్లు ఈ ఆపరేషన్ లో పాల్గొన్నట్లు తెలుస్తుంది. సి ఆర్ పి ఎఫ్ కోబ్రా దళాలు కర్రిగుట్ట ప్రాంతం జల్లెడ పడుతున్నాయి.

**వాయుసేన వ్యూహాత్మక సహకారం** ఈ ఆపరేషన్ ప్రాముఖ్యతను గుర్తించిన భారత వాయుసేన కూడా తనవంతు సహకారాన్ని అందిస్తోంది. తెలంగాణ -ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలను కలుపుతూ ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం, ఎత్తైన కొండలతో విస్తరించి ఉన్న సుమారు 53 కిలోమీటర్ల మేర కర్రెగుట్టలు మావోయిస్టులకు ఒక బలమైన స్థావరంగా మారాయి. మావోయిస్టు పార్టీకి చెందిన అత్యంత ముఖ్యమైన నాయకులు, వారి నమ్మకమైన అనుచరులందరూ ఈ ప్రాంతాన్నే తమ ప్రధాన కార్యకలాపాల కేంద్రంగా చేసుకుని తలదాచుకుంటున్నారని పోలీసు వర్గాలకు ఖచ్చితమైన సమాచారం అందింది.

**అగ్ర నాయకులే ప్రధాన లక్ష్యం** చాలా కాలంగా సరైన సమయం కోసం ఎదురుచూస్తున్న కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నాయకులందరూ ఈ ప్రాంతంలోనే ఉన్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో వెంటనే స్పందించింది. భారీ న భద్రతా బలగాలను ఆ ప్రాంతానికి తరలించి విస్తృతమైన సెర్చింగ్ ఆపరేషనన్ను ప్రారంభించింది. బడే చొక్కా రావు అలియాస్ దామోదర్, మాస్టర్ మైండ్ హిడ్మా పాటు మరికొంతమంది ముఖ్య నాయకులు ఈ ప్రాంతంలోనే ఉన్నారని పోలీసులు గట్టిగా నమ్ముతున్నారు. దీంతో కర్రెగుట్టలకు ఉన్న అన్ని రహదారులను ఒకేసారి చుట్టుముట్టారు. మావోయిస్టులు ఏ మాత్రం తప్పించుకునే అవకాశం లేకుండా వాయుసేన సహాయంతో ఈ ఆపరేషను మరింత వేగవంతం చేశారు.

**సరిహద్దుల్లో భీకర ఎదురు కాల్పులు** మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులే లక్ష్యంగా గత మూడు రోజులుగా తెలంగాణ-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలు ఈ ఆపరేషన్లో పైచేయి సాధించినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం మావోయిస్టులకు, భద్రతా దళాలకు మధ్య భీకరమైన ఎదురు కాల్పులు జరిగాయని విశ్వసనీయ సమాచారం. ఇందులో సుమారు ఐదుగురు మావోయిస్టులు మరణించారని పోలీసులు భావిస్తున్నారు. అయితే, కర్రెగుట్టల చుట్టూ భద్రతా బలగాలు పెద్ద సంఖ్యలో మోహరించి 3 0లతో అక్కడ కొంత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు నిజంగా మరణించారా లేదా అనే విషయాన్ని అధికారికంగా పోలీస్ అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: palleveluguNews9@gmail.com